శ్రీమతి డి.కె. అరుణః అధ్యక్షా, ఇక్కడ భేషజాలు కాదు. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా మేం కూడా బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములం కావాలనే ఉద్దేశంతోనే ఈ సభకు వస్తున్నాము. నేను మైకును విరక్కొట్టినటువంటి నేపథ్యంలో నేను కూడా విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నుంచి అంతరాయం)

శ్రీమతి డి.కె. అరుణః మీకు కూడా తల్లి, చెల్లి ఉన్నారు. మహిళలను గౌరవించడం నేర్చుకోండి. నేను కేవలం సబ్జెక్టు గురించే మాట్లాడాను తప్ప విమర్శలు చేయలేదు. మీరు విజువల్స్ కూడా చూశారు. అధికారపక్ష సభ్యులనే కూర్చోమని చెబుతున్నట్లుగా విజువల్స్ చూశాం. నేను ఏం విమర్శలు చేశానని అక్కడి నుంచి కామెంట్లు చేశారు. వారు ఎంత అసభ్యంగా మాట్లాడారో తెలుసు, అవన్నీ ఇప్పుడు మళ్లీ చెప్పి నన్ను నేను అవమానించుకోదల్చుకోలేదు. ★★• అనే పదం అన్‌పార్లమెంటరీ అని మీరనుకుంటే భవిష్యత్తులో ఎవరు ఈ సభలో ఈ పదం మాట్లాడినా ఇదే సభలో సభాపతిగా మీరు క్షమాపణ చెప్పించాలి. ఆ కండీషన్‌తోనే నేను కూడా జరిగిన దానికి చింతిస్తూ క్షమాపణ కోరుతున్నాను.

MR.SPEAKER: Let us close the matter. ఇప్పుడు గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమానికి సంబంధించిన చర్చ. జీవన్‌రెడ్డి గారూ.

## గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, తేది. 07.03.2015 రోజున ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ గారు ప్రసంగం చేయడం వాస్తవానికి నిరంకుశ ప్రభుత్వ విధానానికి అద్దం పడుతుందని నేను భావిస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగం చూస్తే ముందుగానే ఈ సంవత్సరం మనకు వర్షపాతం అనుకున్న స్థాయిలో రాకపోవడం, ఖరీఫ్ పంటలకు సంబంధించి ఒకవైపు వర్షాభావ పరిస్థితులు, ఇంకొకవైపు విద్యుత్తు అంతరాయం, అట్లాగే రుణమాఫీ పట్ల ప్రభుత్వం సరైన సమయంలో స్పష్టతనివ్వలేకపోవడంతో పెట్టుబడులు సమకూర్చుకోలేకరైతులు ఆత్మహత్యలకు పాల్పడటమే కాకుండా వారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారనేది అధికారపక్షానికి కూడా తెలుసు. 2013-14లో GSDP 4.8% వృద్ధి రేటు ఉండగా 2014-15 ఆర్థిక వృద్ధిరేటు 5.3% ఉంటుందని అంచనా వేయడం జరిగిందని పేర్కొనడం ఆశ్చర్యంగా ఉన్నది. ప్రభుత్వమే ప్రతికూల రుతుపవనాల వల్ల వ్యవసాయ వృద్ధిలో తగ్గుదల ఏర్పడిందని ఒక పక్కన అంగీకరిస్తూ ఇంకొకవైపు GSDP పాయింట్ 5% పెరగడం జరుగుతుందని పేర్కొనడం పూర్తిగా సత్యదూరం. దానికి ఉదాహరణ మత్స్య మరియు పశు రంగాల ద్వారా వృద్ధిరేటు సాధించాలని చెబుతారు. అసలు వర్షాలే లేకపోతే చెరువులలో నీళ్లు ఎలా వస్తాయి? వర్షాలు లేక రైతులు బాధపడుతున్న తరుణంలో మత్స్యరంగం ద్వారా వృద్ధిరేటు సాధించాలని పేర్కొనడం ప్రభుత్వం ఏ మేరకు గవర్నర్ గారి ప్రసంగాన్ని రూపొందించడంలో శ్రద్ధ చూపిందనేది మనకు కనబడుతున్నది.

తెలంగాణ రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడింది. వ్యవసాయం బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో వెళ్లే అవకాశం ఏర్పడుతుంది. వ్యవసాయం క్షీణిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎవరైనా భావిస్తే అది పొరపాటని మనవి చేస్తున్నాను. టి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు సంబంధించి లక్ష రూపాయల వరకు ఉన్న రుణాన్ని ఏకమొత్తంగా మాఫీ చేయడం జరుగుతుందని చెప్పినప్పటికీ ఇప్పుడు ఆ రుణమాఫీ పట్ల స్పష్టత లేకపోవడంతో అక్టోబర్ చివరికి కూడా 25% రుణాన్ని మాత్రమే ఈ సంవత్సరం మాఫీ చేయడం జరుగుతుంది, మిగిలినవి మిగతా మూడు సంవత్సరాలలో 25% చొప్పున మాఫీ చేయడం జరుగుతుందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందుకు అది అమలుకొచ్చేసరికి అసలుకే మోసం వచ్చింది. రైతులకు పెట్టుబడులు జూన్, జూలై మాసాలలో అవసరముంటాయి. జూన్, జూలై మాసాలలో రైతులు పెట్టుబడులు సమకూర్చుకోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది. రుణమాఫీ మొత్తం రూ. 7,000 కోట్లుగా అంచనా వేస్తే వాస్తవానికి రూ.19,000 కోట్లు అని లెక్క తేలగా దానిని రూ.17,000 కోట్లకు కుదించారు. రూ.17,000 కోట్ల నుంచి మొదటి విడతగా రూ.4,850 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. రూ.4,850 కోట్ల నుంచి ఇప్పుడు అమలుకొచ్చేవరకు రైతులు మరలా రెన్యువల్ చేసుకుంటేనే రుణమాఫీ వర్తిస్తుంది, ఒకవేళ ఎవరైనా రైతు రెన్యువల్ చేసుకోవాలని భావించినప్పటికీ బ్యాంకర్లు సహకరించక తిరిగి ఆ రైతు అప్పు పొందలేకపోతే రుణమాఫీ అవకాశాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన రూ. 4,850 కోట్ల నుంచి రూ. 500 కోట్లు రుణమాఫీకి వర్తింపచేయలేక బ్యాంకర్లు ప్రభుత్వానికి తిరిగి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం రైతుకు రుణమాఫీ చేయదల్చుకున్నప్పుడు వారు తిరిగి రుణం తీసుకుంటే ఏంటి, తీసుకోకపోతే ఏంటి? రైతు తిరిగి రుణం తీసుకుంటేనే రుణమాఫీ

****Expunged as ordered by the Chair**

వర్తిస్తుందని ఆంక్షలు విధించడంలో ఆంతర్యమేమిటని అడుగుతున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం రుణమాఫీ భారం తగ్గించుకోవాలనే ప్రయత్నం తప్ప వేరే కనబడటం లేదు.

అంతే కాకుండా, కౌలు రైతు తిరిగి రుణం పొందాలంటే పట్టేదారు అంగీకరించడం లేదు, 1-B లభించకపోతే రైతు ఏ విధంగా తిరిగి అప్పు పొందగల్గుతారు? అట్లాగే అప్పు కాల పరిమితి ముగిసిందని చెబుతున్నారంటే గతంలో రీ-షెడ్యూల్ చేయబడిన రుణాలకు అది పూర్తిగా బకాయిలు చెల్లించలేని పరిస్థితులలో ఇంకా రుణం మిగిలి ఉంటే వాళ్లకు ఈ రుణమాఫీ అవకాశాన్ని వారు కోల్పోవడం జరిగిందని చెప్పక తప్పదు. దయచేసి రుణమాఫీ పట్ల రైతాంగానికి నిజంగానే అండగా నిలవాలని అనుకుంటే ఈ ఆంక్షలు సరైనవి కావనే అభిప్రాయాన్ని నేను వ్యక్తం చేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం మొత్తం కరవుతో తల్లడిల్లుతున్నది. 464 మండలాలలో 353 మండలాలలో సగటు వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. దీని గురించి ప్రభుత్వానికి ఇప్పటికే నివేదికలొచ్చాయి. వర్షాపాతం లేకుంటే పంటలు పండే అవకాశం లేదు. మన రాష్ట్రంలో విద్యుత్ కొరత కూడా ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అక్టోబర్ మాసంలో కమిటీ వేస్తామని చెప్పారు. ఇప్పటివరకు ప్రభుత్వం కరవు మండలాలకు సంబంధించి నిర్ణయం తీసుకోలేకపోయింది. దీని పర్యవసానంగా ప్రభుత్వం నుంచి రైతాంగానికి అందించే రాయితీలు, సహాయం అందడం లేదు. గతంలో రుణమాఫీ ఏకమొత్తంగా రైతాంగానికి లబ్ధి చేకూర్చడానికి రీ - షెడ్యూల్ చేయాలని భావించినప్పటికీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దానికి ఆమోదం తెలుపలేదు. కరువు మండలాల ప్రకటన చేసినట్లైతే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి రీ - షెడ్యూల్‌కు మనకు అవకాశం లభిస్తుంది. రుణం రీ - షెడ్యూల్ పొందడానికి, వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని యావత్ తెలంగాణ రాష్ట్రం కరవుతో తల్లడిల్లుతున్న పరిస్థితులలో వీలైనంతవరకు ఎక్కువ మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనివల్ల రీ- షెడ్యూల్ అవకాశం లభించడంతోబాటు రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకునే అవకాశం లభిస్తుంది.

గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వడగండ్ల వానతో గానీ ఇతరత్రా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడం కోసం అప్పుడు సరైన సమయంలో ప్రభుత్వం స్పందన లేకపోవడంతో ఇన్‌పుట్ సబ్సిడీ సరైన సమయంలో రైతులకు అందలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు కరీంనగర్ జిల్లాకు వచ్చిన సందర్భంలో వారి దృష్టికి తీసుకువెళితే వాస్తవంగా గవర్నర్ గారి పరిపాలనలో ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలైనప్పటికీ తేది. 02.06.2014 నాడు కొత్త రాష్ట్రం ఏర్పడటంతో గవర్నర్ గారి పరిపాలనలో జారీ చేయబడిన ఉత్తర్వులు అమలుకు నోచుకోలేదు. తదుపరి ప్రభుత్వం దానికి రీవ్యాలిడిటీ ఇచ్చినందుకు చాలా సంతోషం కానీ నేనేమంటున్నానంటే గత బడ్జెట్ సమావేశాలలో హార్టీకల్చర్‌కు సంబంధించి ఇదే రీవ్యాలిడిటీ ఇవ్వకపోవడంతో తెలంగాణ ప్రాంతంలో గతంలో వడగండ్ల వానకు నష్టపోయిన రైతాంగానికి సహాయం అందలేదు.

ఇది సుమారు రూ.40 కోట్లు మాత్రమే ఉంటుంది. ఇదే విషయాన్ని గౌరవ వ్యవసాయశాఖా మాత్యుల దృష్టికి తీసుకెడితే పదిహేను రోజుల్లో ఉత్తర్వులు విడుదల చేయడం జరుగుతుందని ఇదే సభలో చెప్పి కూడా మూడు మాసాలు అయింది. కేంద్ర ప్రభుత్వం 50% రాయితీ ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వంపై పడే భారం కేవలం 50% మాత్రమే. అటువంటి ఇన్‌పుట్ సబ్సిడీని పదిహేను రోజుల్లో విడుదల చేస్తామని గౌరవ వ్యవసాయ మంత్రి గారు సభలో హామీ ఇచ్చి మూడు మాసాలు గడిచినా ఇంకా విడుదల చేయలేదంటే ఏమనాలో నాకైతే అర్థం కావడం లేదు. హార్టీకల్చర్‌కి సంబంధించి గౌరవ మంత్రి గారు ఇప్పటికైనా దయచేసి ఈ శాసనసభ సమావేశాలు ముగిసేలోపు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

వ్యవసాయంతోబాటుగా మరొక ప్రధానమైన శాఖ నీటిపారుదల శాఖ. వ్యవసాయానికి తోడ్పడేది ఇరిగేషన్. ఇవ్వాళ గౌరవ ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పాల్సి ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి గారు తప్పనిసరిగా సభను సంతృప్తి పరిచే విధంగా సమాధానం చెబుతారనే విశ్వాసం మాకు ఉన్నది.

**2.30 మ.** | యావత్ ఉత్తర తెలంగాణ ప్రాంతానికి ......

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : రెన్యువల్స్‌కి సంబంధించిన వాస్తవాలు మాట్లాడుకుందాము. తమరు నాకంటే సీనియర్. ఇప్పుడు లోన్ వేవర్ గురించి మాట్లాడారు. దాదాపు ముప్పై ఆరు లక్షల మందికి రూ. 16.738 కోట్లతో రుణమాఫీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాము. అందులో 25 శాతం, అంటే రూ. 4230 కోట్లు వారి ఖాతాలలో జమ చేశాము. రెనివల్స్ కూడా కొన్ని జిల్లాలలో లోన్ వేవర్ కంటే ఎక్కువ అయ్యాయి. ఉదాహరణకు మెదక్‌లో రూ.1996 కోట్లు వేవ్ అయితే, రూ.2592 కోట్లు రిలీజ్ చేశాము. ప్రతి జిల్లాలో కూడా లోన్ వేవర్ కంటే ఎక్కువ అయ్యింది. అందులో ఏమీ సందేహం లేదు. చాలా పకడ్బందీగా చేశాము. వారు కూడా చాలా హుందాగా సూచనలు ఇచ్చారు. సీనియర్ సభ్యులుగా వారి సలహాలను కూడా స్వీకరించాము. ఇన్‌పుట్ సబ్సిడీ కూడా వస్తుంది కానీ గవర్నర్ పాలనలోనే ఇన్‌పుట్ సబ్సిడీ ఆగిందని వారు అన్నారు. గవర్నర్ పాలన జరిగింది కొన్ని నెలలు

మాత్రమే. 2009 సంవత్సరం నుంచి ఆగిన సబ్సిడీ, టీఆర్ఎస్ గవర్నమెంట్ వచ్చిన తరువాత రూ.480 కోట్లు ముఖ్యమంత్రి గారు తక్షణమే విడుదల చేశారు.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, నేను ఎక్కడ అబద్ధం చెప్పానో నాకైతే తెలియడం లేదు. నేను ముందే చెప్పాను, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగానికి సహాయం అందలేని పరిస్థితులలో గౌరవ ముఖ్యమంత్రి గారు, కరీంనగర్ జిల్లాకు వచ్చిన సందర్భంగా నేను ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడంతో వారు స్పందించారు. గవర్నర్ గారి పరిపాలనలో విడుదల చేయబడ్డ ఉత్తర్వులు ఏవైతే అమలుకు నోచుకో లేదో వాటిని తక్షణమే జారీ చేయించండి అని నేను చెప్పాను. రికార్డులు పరిశీలించండి. నేను అబద్ధం చెప్పలేదే? మీరు దేనిని విభేదిస్తున్నారు? గవర్నర్ గారి పరిపాలనలో విడుదల చేయబడ్డ ఉత్తర్వులను విభేదిస్తున్నారా? హార్టీకల్చర్ ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి మీరు 15 రోజులలో ఉత్తర్వులు విడుదల చేయిస్తాము, చెల్లింపు చేయడం జరుగుతుందని చెప్పి పేర్కొని మూడు మాసాలు గడుస్తున్నా ఇంతవరకూ విడదల చేయలేదు అనే దానిని విభేదిస్తున్నారా? లోన్ వేయివింగ్ ఎవరైతే రెన్యువల్ చేసుకోవడం జరగలేదో వారికే రుణమాఫీ వర్తించే అవకాశం లేకుండా పోయింది. రెన్యువల్ చేసుకోలేని వారికి రుణ మాఫీ వర్తించదనే ఆంక్షలు లేవు, రెన్యువల్ చేసుకోలేనటువంటి వారికి కూడా ఈ రుణ మాఫీ పూర్తి స్థాయిలో వర్తిస్తుంది అని చెప్పండి నేను కూర్చుంటాను. కాని మీరు అది చెప్పలేదు. అది చెప్పండి. ఒకటే విషయం రెన్యువల్ చేసుకోలేనటువంటి రైతాంగానికి కూడా మీరు......

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : మీరు ఫిగర్స్ చూస్తే అర్థం అవుతుంది. అధ్యక్షా, 35,56,675 మందికి రుణ మాఫీ క్రింద వారి ఖాతాలో 25 శాతం అమౌంట్ జమ చేశాము. 31,24,475 మందికి రెన్యువల్ చేయడం జరిగింది. రెన్యువల్ కానటువంటి వ్యక్తుల ఖాతాలో కూడా అమౌంట్ జమ చేశామని చెప్పదలచుకున్నాము. అంత కన్నా ఇంకేమి చెప్పాలి. ఇది చాలా క్లియర్‌గా ఉంది. రెన్యువల్ కానటువంటి వారి ఖాతాలో కూడా 25% రుణమాఫీ అమౌంట్ వారి ఖాతాలో జమ చేసి ఉన్నది.

శ్రీ టి. జీవన్ రెడ్డి : సార్, అది అంకెలలో వచ్చింది. కాని వారు దానికి డెడ్‌లైన్ పెట్టారు. జనవరి 31వ తేదీ లోపు మాత్రమే ఈ రెన్యువల్ చేసుకోడానికి అవకాశం ఉందని డెడ్‌లైన్ పెట్టారు.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : ఆ గడువును పొడిగించాము.

శ్రీ టి. జీవన్ రెడ్డి : ఎక్కడ దాకా పొడిగించారు. కరీంనగర్ జిల్లాలో జరగడం లేదు.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అవి ఇంకా జరుగుతూనే ఉన్నాయి. మీరు చెప్పండి ఎక్కడ జరగలేదు?

శ్రీ టి. జీవన్‌రెడ్డి : నేను చెబుతున్నాను కదా, కరీంనగర్ జిల్లాలో జరగడం లేదు.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి : జీవన్‌రెడ్డి గారూ, మొత్తం జిల్లాలో అని అనకండి, ఏ బ్యాంకు, ఏ ఊరో చెప్పండి, మేము నోటు చేసుకుంటాము.

(మేడమ్ డిప్యూటి స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ టి. జీవన్‌రెడ్డి : వారు ఇంకొకటి కూడా క్లారిఫై చేయలేదు. రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని మాత్రమే చెబుతున్నారు. అది రైతుకు విత్‌డ్రా చేసుకునే అవకాశం లేకుండా పోయింది. మీరు దయచేసి రైతుకు ఆ 25 శాతం విత్‌డ్రా చేసుకునే అవకాశం ఇవ్వండి. బ్యాంకు వారు పట్టుకుంటున్నారు.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, అది లోను ఖాతాలో జమ అయ్యింది. రెన్యువల్ కాని వారి విషయంలో, కొంత గ్యాప్ ఏదైతే ఉందో ..... రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రుణ మాఫీ ఇస్తుంది అన్నాము. లక్ష రూపాయల కంటే ఎక్కువ ఉండి లక్ష దాటినటువంటి వ్యక్తులు వడ్డీ కట్టలేకపోయారో, అలాంటి కొంత మందికి రెన్యువల్ రాలేదు. మిగతా వారందరూ రెన్యువల్ చేసుకున్నారు. ప్రభుత్వం ఒక లక్ష రూపాయల వరకే పరిధిని పెట్టింది కాబట్టి వారు ఆ లక్ష వరకే రెన్యువల్ చేసుకున్నారు. లక్ష కంటే ఎక్కువ ఉన్న వారు వడ్డీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి కొంత మంది రాగలిగారు, కొంత మంది రాలేకపోయారు. రెన్యువల్ అనే కార్యక్రమం జరుగుతూనే ఉంది. ఎవరి ఖాతాలో అయితే జమ చేశామో, అవి అలానే ఉన్నాయి. రెండవది, నేను గౌరవ సభ్యులకు మనవి చేసేది ఏమిటంటే, 75 శాతం మిగిలి ఉన్నదానికి కూడా రుణ పత్రము, ఒక విముక్తి పత్రం తయారు చేసి తగిన సంతకంతో మిగిలిన 75 శాతం రైతకు సంబంధము లేకుండా వడ్డీతో సహా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది అని చెప్పి బ్యాంకు వారికి రాసి ఇచ్చాము.

శ్రీ టి. జీవన్ రెడ్డి : కరీంనగర్ జిల్లా గురించి క్లారిటీ ఇవ్వండి సార్ అంతే. ఇరిగేషన్‌కు సంబంధించి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు, యావత్ ఉత్తర తెలంగాణ ప్రాంతానికి ప్రాణాధారం. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర భూభాగంలో నిర్మాణం చెపట్టడం జరుగుందో, అది 152 మీటర్ల హైట్‌లో చేయబడినపుడు మాత్రమే మనకు 5.11 టిఎంసి వాటర్ స్టోర్ అయ్యే అవకాశం ఉంటుంది. అప్పుడు మాత్రమే మనకు రోజూ 1.7 టిఎంసి వాటర్

లిఫ్ట్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఆ లెక్క చొప్పున 160 టిఎంసిని మనం లిఫ్ట్ చేసుకోవచ్చు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ఎత్తు ఏమాత్రం తగ్గినా కానీ అక్కడ నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోవడం, దాని పర్యావసానంగా లిఫ్ట్ స్కోప్ కూడా తగ్గిపోయే ప్రమాదం ఉన్నది. ఈరోజు మనకు 160 టిఎంసి నీటిని పొందే హక్కు ఉన్నది. దానిని పూర్తి స్థాయిలో పొందగలగాలి అంటే 152 మీటర్ల హైట్‌లో నిర్మాణం చేపట్ట గలిగినపుడు మాత్రమే సాధ్యమవుతుంది. మహారాష్ట్ర పరిధిలో ముంపుకు గురి అయ్యేవి కేవలం 1800 ఎకరాలు మాత్రమే. ఎకరానికి పది లక్షల నష్టపరిహారం ఇచ్చినా రూ. 200 కోట్లు కాదు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సాకు చూపెట్టి మన తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఏడు మండలాలను ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం కాజేసింది అధ్యక్షా. ఇదే కేంద్ర ప్రభుత్వం దానికి చట్టం రూపొందించింది, మండలాలు పోయాయి. మనం ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నాము. ఒక వైపు మన పొరుగు రాష్ట్రం ప్రాజెక్టు నిర్మాణం చేసుకోవడానికి తెలంగాణ రాష్ట్రం అనుమతి లేకుండా వారు ఏడు మండలాలను కాజేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురండి. నేను పేపర్‌లో చదివాను అధ్యక్షా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారు, మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దీనికి అభ్యంతరం చెప్పడం జరిగింది కాబట్టి మేము మా స్టాండ్‌కు సెట్‌అప్ కావాలి, అందువల్ల మేము అభ్యంతరం తెలుపుతున్నాము అని అన్నట్లు నేను పేపర్‌లో చదివాను. మరి ముఖ్యమంత్రి గారు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ఎత్తును ఏ మాత్రం తగ్గించినా యావత్ తెలంగాణ ప్రాంతం, ప్రత్యేకించి ఉత్తర తెలంగాణ ప్రాంతం భవిష్యత్తులో అనేక రకాలుగా సాగునీటికి ఇబ్బందిని ఎదుర్కొనే పరిస్థితి ఉంటుంది. మనం ఆ ఏడు మండలాలను కాపాడుకోలేకపోయాము. కనీసం ఈ ప్రాజెక్టు నిర్మాణం చేసుకున్నా గాని తెలంగాణ కొంతమేరకైనా సస్యశ్యామలం అయ్యేటువంటి అవకాశం ఉంటుందని పేర్కొంటున్నాను. దానితోపాటుగా, మిషన్ కాకతీయ నిజంగా చాలా మంచి కార్యక్రమం. కాని మూడు నెలల నుంచి మిషన్ కాకతీయ మిషన్ కాకతీయ అని చెప్పింది చెబుతున్నారు. మరి ఎప్పుడు వస్తుందో ఏమిటో మాకైతే కనిపించడం లేదు. మూడు మాసాల నుండి అంటే గత బడ్జెట్ సమావేశాల నుం౹ చెబుతూనే ఉన్నారు. ఇక మిగిలింది మూడు మసాలు. మార్చి గడిచిపోతుంది. Please expedite it. చెరువుల్లో పూడికలు తీయడం, మరమ్మతులు చేపడతాము అంటున్నారు. నేను వేరే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం లేదు. ఇదేమి కొత్త కార్యక్రమం కాదు. చెరువులలో పూడికలు తీయడం అనేది ఆనవాయితీగా వస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో కూడా చెరువులలో పూడికలు తీశారు, మరమ్మతులు చేశారు. మీరేమో పెద్ద ఎత్తున్న చేస్తున్నాము అంటున్నారు సంతోషం. ఇంకా ఎక్కువ చేస్తావు అంటే ఇంకా బాగా ఎక్కువ సంతోషపడతాము. కాని కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యే విధంగా కాలయాపన చేస్తే, కాలం మన కోసం ఆగదు. త్వరితగతిన చేయాలి. ఇందులో ఒక సూచన అధ్యక్షా, కేవలం 25% చెరువులను మాత్రమే మొదటి విడతగా తీసుకుంటున్నాము అని చెప్పడాన్ని నేను గమనించాను. మరమ్మతుకు సంబంధించి 25% అంటే ఫరవాలేదు. పూడికతీతకు సంబంధించి వర్షం లేకపోవడంతో చెరువులన్నీ ఖాళీగా ఉన్నాయి. పూడికతీతకు గాని మట్టి పోసుకోవడానికి గాని అనువుగా ఉన్నాయి. ఏ గ్రామంలో అయితే రైతాంగం స్వచ్ఛందంగా మట్టి తోలుకోవడానికి ముందుకు వస్తారో వాళ్లకి మీరు ప్రొక్లెయిన్లు సమకూర్చండి. ప్రభుత్వ పరంగా మీరు ప్రొక్లెయిన్లను సమకూర్చినట్లయితే మట్టివాళ్లే తోడుకుంటారు. మన మీద ఏ విధమైన భారం ఉండదు. కేవలం ప్రొక్లెయిన్లను మాత్రమే సమకూర్చాలి. అప్పుడు పెద్దఎత్తున ఈ కార్యక్రమం ముందుకు పోయే అవకాశం ఉంటుందనే అభిప్రాయం నేను వ్యక్తం చేస్తున్నాను. ఇక పవర్‌కి సంబంధించి చెబుతాను. అధ్యక్షా, వాస్తవంగా మనకు ఉన్న పవర్ 53.89 శాతం. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం ప్రధానంగా విద్యుత్‌పై ఆధారపడి ఉన్నదనే భావనతో, గతంలోని విద్యుత్ వినియోగాన్ని పరిగణనలోనికి తీసుకొని 53.89% మనకు కేటాయింపు చేయడం జరిగింది. ఆంధ్రాకు 46.11 కేటాయించారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా ప్రభుత్వం యొక్క ఆలోచన లేకుండా అక్కడ ఏడు మండలాలను తీసుకున్నారు. Sileru is totally hydro project, కృష్ణపట్నంలో కూడా మనకు పెట్టుబడులు ఉన్నాయి.

**2.45 మ.** 800X2 మెగావాట్ ప్రాజెక్టు. గత శాసనసభ సమావేశాలలోనే సభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదింపజేసుకున్నాం. ఈ మూడు మాసాలలో ఎంత ప్రోగ్రెస్ చేసుకున్నామో నాకైతే తెలియదు. చంద్రబాబునాయుడు గారు తెలివిగా మన ముఖ్యమంత్రి గారితో ఏం మాట్లాడారో తెలియదు గానీ గవర్నర్ గారి దగ్గర సమావేశమై వాళ్లకు కావలసిన సాగునీటి ప్రాజెక్టు కొరకు సాగర్ నీటిని తీసుకెళ్లారు. చంద్రబాబునాయుడు గారు తెలంగాణకు ఎంత అన్యాయం చేయాలో అంత అన్యాయం చేయడానికే వారి ఆలోచన కొనసాగుతున్నది. మన హక్కులను కాపాడుకోవడం, మన రాష్ట్రానికి రావలసిన వాటాను మనం పొందడం మన హక్కు. చంద్రబాబునాయుడు గారు మన ముఖ్యమంత్రి గారికి ఫోన్ చేసి గవర్నర్ గారి దగ్గర సమావేశాన్ని ఏర్పాటు చేయించి

నీటిని పొందడం జరిగింది. మన ముఖ్యమంత్రి గారు అప్పుడే మన తెలంగాణకు రావలసిన న్యాయమైన విద్యుత్తు వాటా గురించి ప్రశ్నించాల్సి ఉండేది. చంద్రబాబునాయుడు గారు వారి రాష్ట్ర అవసరాల నిమిత్తం సాగునీటిని అడిగినప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు విద్యుత్తు మీద ఆధారపడి వ్యవసాయం చేసుకుంటారు కాబట్టి తెలంగాణ రాష్ట్రానికి సీలేరు, కృష్ణపట్నం నుంచి రావలసిన విద్యుత్తు వాటా తెలంగాణకు ఇప్పించాలని అదే గవర్నర్ గారిని మధ్యవర్తిత్వం చేయించి మనకు రావలసిన విద్యుత్తు వాటా పొందవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదా లేదా అనేది చెప్పండి. మన రాష్ట్రానికి రావలసిన విద్యుత్తును పొందలేకపోయామంటే ఇది ప్రభుత్వ వైఫల్యం అవుతుందా కాదా అని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం కేంద్రంలో ఒత్తిడి చేయలేదు. కేంద్రాన్ని ఒత్తిడి చేయడంలో సఫలీకృతులు కాలేకపోతున్నారు. మనకు అవకాశం వచ్చినప్పుడు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయలేకపోతున్నాం.

హైకోర్టు డివిజన్ గురించి రెండు మాసాలుగా న్యాయవాదులు మొత్తం కోర్టులను బహిష్కరించడం వలన మొత్తం న్యాయవ్యవస్థ స్తంభించిపోయింది. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకొచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వారికి అకామడేషన్ చూపించి, హైకోర్టు డివిజన్ చేయాలని ఒక లేఖ ఇస్తే సరిపోతుంది కానీ వారు ఇవ్వలేకపోతున్నారు, మనం ఇప్పించలేకపోతున్నాం. దీనివల్ల ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారు. చంద్రబాబునాయుడు గారు లేఖ ఇవ్వడం లేదు కాబట్టి మన రాష్ట్రానికి రావలసిన విద్యుత్తు వాటా రావడం లేదు, హైకోర్టు విభజన జరగడం లేదని అంటే సఫరర్ చంద్రబాబునాయుడు కాదు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకమని నేను గుర్తుచేస్తున్నాను. చంద్రబాబునాయుడు గారిని ఏ విధంగా మనం దారిలో పెట్టుకోగల్గుతామని ఆలోచన చేయాలి. మేం పూర్తిగా ప్రభుత్వానికి సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం. తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడటం కోసం ఈ ప్రభుత్వానికి అండగా నిలవడానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. అఖిలపక్షాన్ని కేంద్రం దగ్గరికి తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్రానికి విభజన చట్ట ప్రకారం రావలసిన హక్కుల కోసం పోరాడవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం మన రాష్ట్రానికి రావలసిన హక్కులను పొందలేకపోవడాన్ని ప్రభుత్వ వైఫల్యంగా భావిస్తాను.

పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి, రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసిన ఉదంతాలు కనబడటం లేదు. కేంద్ర ప్రభుత్వం XIII ఫైనాన్స్ నుంచి విడుదల చేసిన నిధులు మొత్తం విద్యుత్తు బిల్లులకే సరిపోతున్నాయి. NDA ప్రభుత్వం రాష్ట్రాలను పరిపుష్టి చేయాలనే భావనతో నిధులు విడుదల చేయడానికి వారొక కార్యక్రమాన్ని రూపొందించారు. నేనేమంటున్నానంటే స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు బలోపేతంగా ఉంటేనే గానీ గ్రామీణ వ్యవస్థ అభివృద్ధి చెందదు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రాష్ట్రం నుంచి 40 శాతం నిధులు కేటాయింపు చేయండి. ఈ ప్రభుత్వం రోడ్ల నిర్మాణం చేపట్టినా ఆ గ్రామాల మీదనే పెడతారు. డ్రింకింగ్ వాటర్ స్కీం చేసినా అక్కడే పెడతారు.

ప్రధానంగా పారిశుధ్యం, విద్యుత్తు, డ్రింకింగ్ వాటర్ వంటివి గ్రామ పంచాయతీలకు భారం అవుతున్నది. పారిశుధ్య కార్మికులు రూ.1500/- వేతనంతో పనిచేస్తున్నారు. NREGS కింద కూలీకి వెళితే రూ.150/- చెల్లిస్తున్నారు కాబట్టి పారిశుధ్య కార్మికులను కూడా NREGS కింద కూలీ వేతనం నమోదు చేసుకోవడం గురించి ప్రభుత్వం పరిశీలిస్తే బాగుంటుంది. గ్రామ పంచాయతీలకు కూడా నిధులు ప్రత్యేకంగా కేటాయింపులు చేసి పరిపుష్టి చేసే విధంగా ఆలోచన చేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. అట్లాగే ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు కూడా నిధులు విడుదల చేస్తామని గత సమావేశాలలోనే మంత్రి గారు హామీ ఇచ్చినప్పటికీ గత మూడు మాసాల నుంచి ఎలాంటి ప్రోగ్రెస్ లేదు. కనీసం ఈ సమావేశాల్లోనైనా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

రాష్ట్రంలోని ప్రతి మారుమూల గ్రామానికి కూడా నల్లా ద్వారా త్రాగునీటిని అందించాలనే ఉద్దేశంతో వాటర్ గ్రిడ్ ప్రోగ్రాంను రూపొందించారు. దీని గురించి పూర్తి సమాచారం ఎవరికీ తెలియదు. ఇప్పుడున్నటువంటి మంచినీటి సౌకర్యాలను మెరుగుపర్చేందుకు మీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుంది. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలలో ఇప్పటివరకు త్రాగునీటి సౌకర్యం లేదని ఈ ప్రభుత్వం భావిస్తున్నదా? As far as my knowledge goes, more than 50% of villages in the State have domestic drinking water supply facility. నా జగిత్యాల నియోజకవర్గంలో నేను 70 శాతం చూపెడతాను. రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలోనైనా 50% త్రాగునీటి సౌకర్యం లేనట్లైతే ఆ ప్రాంత ప్రజాప్రతినిధుల వైఫల్యంగా పరిగణించాలి. ఈ ప్రజాస్వామ్యంలో 30 సంవత్సరాల తరువాత ఇంకా కూడా త్రాగునీటి సౌకర్యం కల్పించలేకపోయారంటే అది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల వైఫల్యంగా పరిగణించాలని నేను భావిస్తున్నాను. నల్గొండ జిల్లా ఫ్లోరోసిస్ ప్రాంతం. నల్గొండ జిల్లాలో 50% ..............

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, పెద్దలు జీవన్‌రెడ్డి గారి ఉపన్యాసం చక్కగా ప్రభుత్వానికి పలు సూచనలు చేస్తూ నిర్మాణాత్మకంగా చాలా బాగుంది, నేను వారిని అభినందిస్తున్నాను. వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని రూపొందించినప్పుడు గానీ తెలంగాణ డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి గానీ ఎప్పుడు మాట్లాడినా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయమేమిటంటే గతంలో పనులు జరగలేదని, ఎక్కడా త్రాగునీరు లేదని మేం చెప్పలేదు. మేం పదే పదే చెబుతున్నదేమిటంటే ఏ రకంగా రైట్ టు ఇన్‌ఫర్మేషన్, రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ఉన్నదో అదే పద్ధతిలో రైట్ టు డ్రింకింగ్ వాటర్ అంటే రక్షిత మంచినీటిని ప్రజల కనీస హక్కుగా గుర్తించాలని ఒక కొత్త రకమైన స్ఫూర్తితో మేం ముందుకు పోతున్నాం. జగిత్యాల నియోజకవర్గంలో 75% త్రాగునీటి సౌకర్యం కల్పించామని చెప్పారు, చాలా సంతోషం. మా గౌరవ ముఖ్యమంత్రి గారు సిద్ధిపేట శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు 1996 నుంచి 1998 ప్రాంతంలో ఆనాడు కరీంనగర్ జిల్లాలోని LMD నుంచి నీళ్లు తీసుకొని ఇంటింటికి నల్లా ద్వారా త్రాగునీటిని అందించిన ఘనత ఆనాటి సిద్ధిపేట శాసనసభ్యుడిగా మా గౌరవ ముఖ్యమంత్రి గారికే దక్కింది. రాష్ట్రంలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నందున విషపూరితమైన వనరులు బయటికి వస్తున్నాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా నల్గొండ జిల్లాలోని ఫ్లోరోసిస్, ఆర్సెనిక్ వంటివి బోర్‌వెల్స్ ద్వారా వస్తున్న ఉపద్రవాలు కాబట్టి మేం చేస్తున్న ప్రయత్నమేమిటంటే ఎటువంటి పరిస్థితులలో కూడా సర్ఫేస్ వాటర్‌ను మొత్తం తెలంగాణ రాష్ట్రానికి అందించాలనే లక్ష్యంతో ఉన్నాం. భూగర్భ జలాలలో కలుషితాలు కలుస్తున్నాయి కాబట్టి వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని రూపొందించాం తప్ప గతంలో అధికారంలో ఉన్నవారిని అగౌరపర్చాలనే ఉద్దేశం మాకు లేదు. ఈ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు ఒప్పుకుంటే డ్రింకింగ్ వాటర్ మీద సమగ్రమైన చర్చ చేసుకొని ప్రతిపక్ష సభ్యులకున్న అనుమానాలన్నింటిని నివృత్తి చేసే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, గతంలో నల్గొండ జిల్లా ప్రజలు ఫ్లోరోసిస్‌తో బాగా ఇబ్బంది పడిన మాట వాస్తవం. కానీ మా నాయకుడు జానారెడ్డి గారు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గానీ అంతకు ముందు గానీ దాదాపు 50 శాతం గ్రామాలకు కృష్ణానదీ జలాలను జిల్లాలోని పలు గ్రామాలకు అందించే విధంగా కార్యక్రమాలను అమలు చేయడం ప్రత్యక్షంగా గమనించాం. నేను ప్రజల ఆలోచనా విధానాన్ని గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. మనం ఎన్ని స్కీములను ప్రవేశపెట్టినప్పటికీ ప్రజలు మాత్రం మినరల్ వాటర్ నీళ్లు కావాలని అంటున్నారు కాబట్టి గ్రామానికొక ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. మన రాష్ట్రంలో దాదాపు 10,000 గ్రామాలుంటాయి. ఒక ప్యూరిఫైడ్ వాటర్ ట్యాంకు ఏర్పాటు చేయాలంటే సుమారు రూ.10,00,000/ ఖర్చు అవుతుంది. పది లక్షల అంచనాతో ప్యూరిఫైడ్ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయాలంటే సుమారు రూ.1000 కోట్లు ఖర్చు అవుతుంది. అంటే ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వాటర్‌గ్రిడ్ ప్రోగ్రాం ఉండే అవకాశముంటుంది. ఈ సంవత్సరం త్రాగునీటికోసం ప్రజలు బాగా ఇబ్బందులు పడుతున్నారనే విషయం మనందరికీ తెలుసు. గత పది సంవత్సరాలుగా ఇంత కరవు నేనెప్పుడూ చూడలేదు. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయి. ఇప్పుడున్న పరిస్థితులలో జిల్లాకు రూ.100 కోట్లు విడుదల చేస్తే గాని తట్టుకోలేని పరిస్థితి ఉన్నది. డ్రింకింగ్‌వాటర్‌కి సంబంధించి ప్రభుత్వం ముందస్తు ప్రణాళికల ప్రకారం ప్రిపేర్ కాకుంటే ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయి.

విద్యకు సంబంధించి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం "కేజీ టు పీజీ" ఉచిత నిర్బంధ విద్య ఆంగ్ల మాధ్యమంలో, అది కూడా సెంట్రల్ సిలబస్ అని అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక విద్యా సంవత్సరం ముగిసిపోయింది. రెండవ విద్యా సంవత్సరం జూన్ మాసంలో ఆరంభమవుతుంది. "కేజీ టు పీజీ" విద్యకు సంబంధించి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించలేదు. మండల కేంద్రాలలోని మోడల్ స్కూళ్లలో 5వ తరగతి నుంచి ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తున్నారు. కానీ ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు విడుదల చేసిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం "కేజీ టు పీజీ" వరకు ఆంగ్ల మాధ్యమంలో ఉచితంగా విద్యా బోధనా సౌకర్యం కల్పిస్తారనే భావన ప్రజలలో ఏర్పడింది.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద ప్రజానీకం ఉంటారు. అల్పాదాయ వర్గాల వారు కూడా ఈ పోటీ ప్రపంచాన్ని తట్టుకోవడానికి ఆంగ్ల మాధ్యమం ఆవశ్యకతను గుర్తించి ఆంగ్ల మాధ్యమాన్నే చదివిస్తున్నారు. 80 శాతం పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమమే ఉంటున్నది.

**3.00 మ.**

తెలుగు మీడియం కేవలం 20 శాతానికే పరిమితమయ్యింది. ఆంగ్ల మాధ్యమంలో బోధనను ఇన్సెప్షన్ నుంచి మొదలు పెడితేనే మనకు సత్ఫలితాలను ఇస్తుంది. ఆ విధంగా ఇన్సెప్షన్ నుండి కాకుండా 4వ, 5వ తరగతి నుంచి ఆంగ్ల మాధ్యమంలో బోధించినట్లయితే మనకు అంతగా

ఉపయోగముండదు. ఆ విధంగా భోధించడానికి మండలానికి ఒక మోడల్‌స్కూల్స్‌ను గతంలోనే ఏర్పాటు చేయడమైంది. తెలుగు మన మాతృ భాష. తెలుగును మనం తప్పకుండా గౌరవించాలి. తెలుగు సెకండ్ లాంగ్వేజీగా ఉంటుంది. మొదటి నుండి ఆంగ్లమాధ్యమంలో బోధిస్తేనే ప్రజలను, మన పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలవైపుకు మళ్లించుకోవచ్చు. లేనిచో, వారు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లడం జరుగుతుంది. మరల మన పాఠశాలలన్ని కూడా లిమిటెడ్ అడ్మిషన్స్‌తో ఉంటాయి. మండలానికి ఒక పాఠశాలను పెడుతారా, నాలుగు గ్రామాలకు కలిపి ఒక పాఠశాలను పెడుతారా, గ్రామానికి ఒక పాఠశాలను పెడుతారా అనే ఆలోచన ఇప్పటివరకు మీకు లేదు. దాదాపు ప్రతి నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం 10 వేల కొత్త అడ్మిషన్స్ వస్తాయి. ఒక సంవత్సరం ఈ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి ఆలస్యం అయినా 10 వేల మంది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని మీకు మనవి చేస్తున్నాను. కాబట్టి, సత్వరమే మీరు '' కేజీ టూ పీజీ '' ను ఇన్సెప్షన్ నుండి ఆంగ్లమాధ్యమంలో బోధనను ప్రారంభించండి. మీకు రెసిడెన్షియల్‌స్కూల్స్‌ను ఏర్పాటు చేయడానికి ఆలస్యం అయితే డే-స్కాలర్స్‌ను ఏర్పాటు చేయండి. బిల్డింగ్ నిర్మాణం మొదలైన వాటికి కొంత సమయం పట్టవచ్చు. కానీ, ఇప్పటి వరకు స్థల సేకరణే లేనందున నిర్మాణం ఏవిధంగా అవుతుంది. '' రైట్ టు ఎడ్యుకేషన్'' ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం అడ్మిషన్లను నిరుపేదలకు, అల్ప సంఖ్యాక, బడుగు, బలహీన వర్గాల వారికి ఇప్పించే అవకాశం ఉన్నది. కానీ, '' రైట్ టు ఎడ్యుకేషన్'' చట్టం వైపుకు మాత్రం దృష్టిని కేంద్రీకరించడం లేదు. ఒకవేళ '' కేజీ టూ పీజీ'' ని ప్రారంభించడానికి ఆలస్యం అయినట్లయితే కనీసం '' రైట్ టు ఎడ్యుకేషన్'' ద్వారానైన నిరుపేద విద్యార్థులకు విద్యా సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: జీవన్ రెడ్డి గారు పూర్తి చేయండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: విద్యార్థులకు సంబంధించిన '' ఫీజు రియింబర్స్‌మెంట్ పథకం'' పై కూడా క్లారిటి లేదు. గత ప్రభుత్వం చెల్లించకుండా విడిచిపెట్టిన బకాయిలన్నింటిని కూడా మేమే చెల్లిస్తున్నామని ఈ ప్రభుత్వం చెబుతుంది. Government is continuous. గత ప్రభుత్వమైనా, ఈ ప్రభుత్వానికైనా ఇది కొనసాగింపే. పార్టీలు, పాలకులు మారుతారు. గత ప్రభుత్వపు బకాయిలు మీరు చెల్లించడం చాలా సంతోషకరం. కానీ, ఈ రోజు చదువుకునే విద్యార్థుల పరిస్థితి ఏమిటి? ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరపు 37 వేల మంది విద్యార్థులు పరీక్షరాయలేకపోయారనే విషయాన్ని ఈ రోజు వార్త పత్రికల్లో చూశాను. ప్రైవేట్ కళాశాలలకు ఈరోజు వరకు '' ఫీజు రియింబర్స్‌మెంట్'' విధానంపై స్పష్టత లేనందున యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్స్‌ను ఇవ్వడం లేదు. మొదట ఫీజులు చెల్లించాలని, '' ఫీజు రియింబర్స్‌మెంట్'' వచ్చిన తరువాత మీ డబ్బులను మీరు తీసుకువెళ్లమని యాజమాన్యాలు విద్యార్థులకు చెబుతున్నారు. అడ్వాన్స్‌గా ఫీజు చెల్లించే అవకాశం ఉన్నట్లయితే '' ఫీజు రియింబర్స్‌మెంట్'' ప్రభుత్వం సహాయం కోసం ఎవరు కూడా వేచి ఉండరు. '' ఫీజు రియింబర్స్‌మెంట్'' ను చెల్లించకపోవడం వల్ల ఇంజనీరింగ్, డిగ్రీ, ఇంటర్మీడియట్, మొత్తం విద్యా వ్యవస్థే అగమ్యగోచరంగా తయారయ్యింది. 2014-15 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థుల ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లింపుల విషయంలో ప్రభుత్వం సత్వరమే నిర్ణయం తీసుకోవాలని లేనిచో వారి భవిష్యత్తును తీర్చిదిద్దలేమని మీకు సభాముఖంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా యూనివర్సిటీలలో పాలక మండళ్లు లేవు, వైస్ ఛాన్సలర్స్ కూడా లేరు. కరీంనగర్‌లో ఉన్నటువంటి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పదవి కాలం కూడా రెండు నెలల్లో పూర్తి అవుతుంది. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో 50 శాతం బోధన సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్నత విద్యా విషయంలో యూనివర్సిటీలను బలోపేతం చేయనట్లయితే విద్యా వ్యవస్థను పటిష్టం చేయడం సులువు కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. '' కేజీ టూ పీజీ'', '' ఫీజు రియింబర్స్‌మెంట్'', యూనివర్సిటీలలో పాలక మండళ్లు, వైస్ ఛాన్సలర్స్, బోధన సిబ్బంది పోస్టులు మొదలైన విషయంలో సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ రెగ్యులరైజేషన్‌ను టిఆర్ఎస్ పార్టీ ఒక విధానంగా పెట్టుకున్నది. దాదాపుగా ఇప్పటి వరకు 9 మాసాల కాలం గడిచిపోయింది. ఈ విషయంలో మీ ఆలోచన, విధివిధానాలు ఏమిటి? ఏవిధంగా రెగ్యులరైజ్ చేస్తారనే అంశం పై మీ విధాన ప్రకటనే లేదు. రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షలాది కాంట్రాక్ట్ ఉద్యోగులు తమను రెగ్యులరైజ్ చేస్తారనే ఆశతో ఎదురు చూస్తున్నారు. గత శాసన సభలో లక్ష్మణ్ గారు వేసిన ప్రశ్నకు బదులుగా ప్రభుత్వం 1,07,000 ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారక ప్రకటన చేసింది. '' నీళ్లు, నిధులు, నియామకాల '' కోసమే మనం తెలంగాణ రాష్ట్రాన్ని కోరుకోవడం జరిగింది. నీళ్లవాటాను పొందలేకపోతున్నాము. నిధుల విషయాన్ని గమనిస్తూనే ఉన్నాము. నియామకాల విషయం 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా ఉన్నది. ఖాళీగా ఉన్నటువంటి 1,07,000 పోస్టులను అధికారికంగా ప్రభుత్వం

నియమించుకోలేని స్థితిలో ఉన్నందుకు ప్రభుత్వానికి ఏవిధంగా సూచనలు చేయాలనే విషయం కూడా నాకు అర్థం కావడం లేదు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ను (టిపిఎస్సి) ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషిస్తున్నాను. టి.పి.ఎస్.సి కు మా పార్టీ తరుపున డెలిగేషన్కు వెళ్లినప్పుడు గ్రూప్స్ 2, గ్రూప్-4, డిఎస్సీ మొదలైన ఉద్యోగాలను భర్తీ చేయాలనే రిక్విజిషన్ మాకు ప్రభుత్వం నుంచి రాలేదని, ప్రభుత్వం నుంచి పోస్టులను భర్తీ చేయాలనే రిక్విజిషన్ వస్తే నేను ఇనీషియేట్ చేయగల్గుతానాని టిపిఎస్సి ఛైర్మెన్ చక్రపాణి గారు చెప్పడం జరిగింది.........

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, వారు లేవనెత్తిన టిపిఎస్సి విషయంలో - చక్రపాణి గారి నేతృత్వంలో టిపిఎస్సి కానిస్టిట్యూట్ అయిన విషయం మీ అందరికి కూడా తెలుసు. మొదటి దఫాలో భాగంగా వాటర్ గ్రిడ్కు సంబంధించిన 620 పోస్టులను టి.పి.ఎస్.సి ద్వారా భర్తీ చేస్తామని తెలియజేస్తున్నాను. కానీ, దురదృష్టవశాత్తున మార్చి 26 వరకు కూడా ఎన్నికల కోడ్ ఉండటం వల్ల ఆలస్యం అవుతోంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు స్పష్టమైన ఆదేశాలను టి.పి.ఎస్.సి కి జారీ చేయడం జరిగింది. టి.పి.ఎస్.సి ద్వారా భర్తీ చేసేటువంటి మొట్టమొదటి ఉద్యోగాలు పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించినందున ఈ విషయాన్ని నేను జీవన్ రెడ్డి గారి, సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : ''వాటర్ గ్రిడ్ పథకం'' ద్వారా మీరు వందల, వేల పోస్టులను భర్తీ చేయడం చాలా సంతోషకరం. కానీ, 1,07, 000 ఉద్యోగాలు అధికారికంగా ఖాళీగా ఉన్నాయి. వీటిపై ఇంతవరకు విధివిధానాలు లేవు. అదే విధంగా ''డిఎస్సీ '' కూడా నోటిఫై చేయలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో స్టూడెంట్స్ – టీచర్స్ రేషియోకు అనుగుణంగా టీచర్లు లేరు. గ్రూప్-2, గ్రూప్-4, జోనల్ పోస్టులకు ఎటువంటి ఆటంకాలు లేవు. ఎటువంటి అడ్డంకులు లేకుండా, నియమించుకునే అవకాశం ఉన్నపటికీ, పోస్టులను మీరు భర్తీ చేయకుండా ఉన్నారు. ఈ మధ్యన ఎన్నికల కోడ్ అడ్డం వచ్చింది. కానీ, 9 మాసాలుగా కూడా మీరు ఏమీ పనిచేయలేదు. సత్వరమే ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పరిశ్రమల విషయంలో పరిశ్రమల శాఖ మాత్యులు గారు చాలా పనులు చేస్తున్నట్లుగా పేపర్లో చూస్తున్నాము. సిర్పూర్ పేపర్ మిల్లు మూతపడి ఆరు మాసాల సమయం అయ్యింది. దాని ద్వారా దాదాపు 4వేల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. పెద్దలు నాయిని నర్సింహా రెడ్డి గారు ఈ సమయంలో సభలో లేరు. ఆ పేపర్ మిల్లుకు కార్మిక నాయకుడైన వారికి కూడా ఈ మిల్లుపై బాధ్యత ఉంటుంది. సిర్పూర్ పేపర్ మిల్లు ఎందుకు మూతపడిందో కూడా ఎవరికి తెలియదు. నల్లగొండ జిల్లాలోని నార్కట్పల్లిలో ఉన్న OCTL ఫ్యాక్టరికి కూడా నాయిని నర్సింహారెడ్డి గారే కార్మిక నాయకుడు, అధ్యక్షుడు. ఆ OCTL కార్మికులందరు కూడా ఉపాధి లేక రోడ్డున పడ్డారు. బయటి రాష్ట్రం నుంచి వ్యక్తులను తీసుకువచ్చి ఫ్యాక్టరీని నడిపిస్తున్నారు. ఈ విషయాల్లో ప్రభుత్వం ఏం చేస్తున్నది? లేబర్ మినిస్టర్ గారు రీకన్సిలేషన్ కొరకు సమావేశాన్ని ఏర్పాటు చేస్తే మేనేజ్మెంట్ రెస్పాండ్ కావడం లేదంటే ఇంతకన్నా దురదృష్టం ఏమైనా ఉంటుందా? ఈ రెండు ఫ్యాక్టరీలు కూడా నాయిని నర్సింహ రెడ్డి గారి నాయకత్వంలోనే ఉన్నాయి. అదే విధంగా సింగరేణిలో '' విఆర్ఎస్ '' తీసుకున్న ఉద్యోగుల మీద డిపెండ్ అయిన వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చే విషయంలో సింగరేణిలో "విఆర్ఎస్ " తీసుకున్న ఉద్యోగుల మీద ఆధారపడిన వాళ్ల పిల్లలకు డిపెండెంట్స్కి ఎంప్లాయిమెంట్ ఉద్యోగాలు ఇవ్వడం, ఇప్పించడాన్ని ఈ ప్రభుత్వం ప్రధాన బాధ్యతగా భావిస్తుందని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు రోడ్డెక్కి, పాదయాత్రలు చేస్తున్నారు. పరిశ్రమలు ఇంక ఎక్కడ కనబడుతున్నాయి? హైదరాబాద్ చుట్టూ ఉండే సాఫ్ట్వేర్ సంస్థలనే పరిశ్రమలనుకుంటే ఎలా? 'నిజాం షుగర్ ఫ్యాక్టరీ' విషయంలో ఎన్నికల సమయంలో ప్రభుత్వమే షుగర్ ఫ్యాక్టరీని టేకోవర్ చేస్తుందని, చెరుకు రైతులకు బాసటగా, అండగా నిలుస్తామని చెప్పారు. మెట్పల్లి నియోజకవర్గంలోని మల్లాపూర్ చెరుకు రైతులు పండించిన పంటకు వచ్చిన డబ్బులు చెరుకును ఫ్యాక్టరీకి తీసుకువెళ్లడానికి అయ్యే రవాణ ఖర్చులకు కూడా సరిపోలేదు. చెరుకు రైతులకు ఫ్యాక్టరీనుండి రూ.2260 మద్దతు ధర లభిస్తే, దానికి అదనంగా 340 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. దానికి సంబంధించిన జీ.ఒ వచ్చింది. కానీ, డబ్బులు మాత్రం ఇవ్వలేదు.

(అంతరాయం)

ప్రభుత్వం కాగితాల వరకే పరిమితం కాకుండా దానిని అమలు కూడా చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం 340 రూపాయలు చెల్లించడానికి జీ.ఒ ఇచ్చిందని పేర్కొనందుకు చాలా సంతోషం. ఫ్యాక్టరీ ఇచ్చే రూ.2260 కూడా చెల్లించడం లేదు. అదంతా కుడా పేద రైతుల కష్టార్జితం. నిజామాబాద్లో 'చెరుకు విత్తన పరిశోధన సంస్థ' ను ఏర్పాటు చేస్తామని గత శాసనసభలో గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. కానీ, ఇప్పుడున్న ప్రభుత్వ పరిస్థితిని చూసినట్లయితే మొత్తానికి చెరుకే కనబడకుండా పోయే పరిస్థితి ఉన్నది. 'నిజాం షుగర్ ఫ్యాక్టరీ' టేకోవర్ పై కూడా స్పష్టత లేకపోతే ఎలా? అని అడుగుతున్నాను.

హెల్త్ విషయంలో ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌కు రూ.100 కోట్ల చొప్పున కేటాయించినందుకు, తెలంగాణ ప్రాంతానికి ప్రాణ వాయువువైన ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు మెరుగయ్యా యని మేము చాలా సంతోషించాం. కానీ, ఇప్పటి వరకు వీటికి ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. మా మిత్రులు చెప్పినట్లుగా ఏరియా, జిల్లా హాస్పిటల్స్‌ను సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ గా చేస్తామని చెప్పారు. కానీ, ఈ జిల్లా కేంద్ర హాస్పిటల్స్‌లో యూరాలజిస్ట్ కానీ, నెఫ్రాలజిస్టులు కానీ లేరు. ఈ హాస్పిటల్స్ దీన స్థితిలో ఉన్నాయని చెప్పడానికి నాకే ఆశ్చర్యం కలుగుతోంది. ప్రభుత్వ పరంగా మంచి ట్రీట్ మెంట్ కావాలంటే మనం నిమ్స్ హాస్పిటల్‌ను ఆశ్రయిస్తాం. ఇది అటానమస్ హాస్పటల్. దానిలో వెంటిలేటర్‌లు లేవని, వెంటిలేటర్‌లను సమకూర్చలేమని పేషంట్‌లను తిరస్కరిస్తున్నారు. Out of 375 teaching posts, 150 posts are vacant. బీబీ నగర్ ''నిమ్స్ '' హాస్పిటల్ భవన నిర్మాణం పూర్తి అయింది. ఈ హాస్పిటల్ ఆరంభానికి తీసుకున్న చర్యల గురించి ప్రకటనలు చేయడమే కాకుండా, చర్యలు కార్యరూపం దాల్చాలని కోరుతున్నాను.

**3.15 ప.** ఎస్‌సి వెల్ఫేర్‌కు సంబంధించి మూడెకరాలు ఇస్తామన్నారు సంతోషం . ఇప్పటి వరకు మొత్తం 600 కుటుంబాలకు ఇచ్చారు. దాదాపు 10 లక్షల మంది దళితులు వ్యవసాయంపై ఆధాపడి జీవనం కొనసాగిస్తున్నారు. అంటే 30 లక్షల ఎకరాలు ఎప్పుడు సేకరిస్తారు? ఇది చాలా మంచి ప్రోగ్రామ్. గత ప్రభుత్వ హయాంలో 20 లక్ష ల ఎకరాల భూమి పది లక్షల కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. మీరు కొత్తగా మూడెకరాల భూమిని ఇస్తామన్నారు. ఆ పథకాన్ని అమలు చేయండి. గత ప్రభుత్వ హయాంలో నిరుపేద దళితులకు భూమి ఇవ్వడం జరిగింది. దానిని సాగులోకి తీసుకురావడం కోసం ఏ కార్యక్రమాలు చేపట్టారు? కాని మేము ఇచ్చిన భూమికి నీళ్లు ఇచ్చి ఆ భూమిని సాగులోకి తెస్తారా? వాళ్లు ఎక్కడికి పోవాలి? ఆ నిరుపేద దళితులకు ఇచ్చిన భూమిని సాగులోకి తేవడానికి కూడా కొన్ని కార్యక్రమాలు చేపట్టండి. లేదంటే వాళ్లు ఏమైపోతారు?

హౌసింగ్ ప్రోగ్రామ్‌కు సంబంధించి ఎన్నికలలో మూడు లక్షల రూపాయలతో ఇల్లు ఇస్తాం అన్నారు. దానిని మూడున్నర లక్షలు చేశారంటే మేము సంతోషపడ్డాము. ముఖ్యమంత్రిగారు పేదలకు అండగా ఉన్నారని అనుకున్నాము. తొమ్మిది నెలలు అయింది. ఇంత వరకు ఆ కార్యక్రమం ఏమైందో తెలియడం లేదు. దాని యొక్క గైడ్‌లైన్స్ ఏమిటి? ఇంతకుముందు కట్టుకున్న ఇందిరమ్మ ఇళ్లకు పేమెంట్ చేయలేదు. ఆ బిల్లుల పేమెంట్‌కు సంబంధించి సాఫ్ట్‌వేర్‌లో ఆ సైట్‌ను తొలగించారు. వాళ్లకు ఎప్పుడు పేమెంట్ చేస్తారు? ఎస్‌టిలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామన్నారు. ఎస్‌సిలకు సంబంధించిన కమిటీని మొన్ననే కాన్‌స్టిట్యూట్ చేశారు. ముందే కాన్‌స్టిట్యూట్ చేసినట్లయితే ఇప్పటికే ఒక ఐడియా వచ్చేది. మైనారిటీలకు, అల్పసంఖ్యాక వర్గాలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామన్నారు. మార్చి మొదటి వారంలో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడ్డ వారిని సరి చేయడానికి కమీషన్ వేశారు. తొమ్మిది నెలల ముందు ఆ కమీషన్ వేసినట్లయితే ఇప్పటికి ఆ రిపోర్టు వచ్చేది. ఎస్‌సిలకు బడ్జెట్‌లో కేటాయింపులు రూ.9.34 శాతమని అన్నారు.

కల్యాణ లక్ష్మి కార్యక్రమం చేపట్టారు. అది మంచి పథకం . ఆ పథకంలో పెండ్లికి రు.51వేలు ఇస్తామన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన బంగారు తల్లి కార్యక్రమం ఏమైంది? ఆడపిల్ల పుట్టినప్పటి నుండి పెండ్లి వరకు రూ.1.50 లక్షలు ఇచ్చే పథకం ‟బంగారు తల్లి పథకం★★. దానిని పక్కకు పెట్టి రూ.51 వేలు ఇస్తామన్నారు. భర్తలు విడిచి పెట్టిన వాళ్లున్నారు. వాళ్ల ఏ ఆధారం లేకుండా ఉన్నారు.

(అంతరాయం)

గౌరవ ముఖ్యమంత్రిగారు యాదగిరి గుట్ట అభివృద్ధి గురించి ప్రత్యేకంగా సంవత్సరానికి రూ.100 కోట్లు కేటాయిస్తామన్నారు. చాలా సంతోషం . ఇప్పుడు అది పుణ్యక్షేత్రమే కాక పర్యాటక కేంద్రం కూడా. మా వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఏమి తప్పు చేశాడు? మొత్తం తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ప్రాచుర్యం పొందిన దేవాలయం రాజ రాజేశ్వర స్వామి దేవాలయం . లక్షలాది మంది భక్తులకు కొంగు బంగారం ఆ బోళా శంకరుడు. అతనిని వేడుకుంటే కానిదేమీ లేదు. మా దేవుని ఆశీర్వచనానికి ముఖ్యమంత్రిగారికి సమయం చిక్కలేదు. ఆ స్వామి కల్యాణానికి తెలంగాణ ప్రభుత్వం పట్టు వస్త్రాలు కూడా ఇవ్వలేదు. దేవాదాయ శాఖామంత్రి రాలేదు. ఆఖరికి జిల్లా కలెక్టరుగారు పట్టు వస్త్రాలు తెచ్చారు. యాదగిరి లక్ష్మీ నర్సింహ స్వామికి చేయండి కాదన లేదు కాని వేముల వాడ గురించి కూడా పట్టించుకోండి. ఆ గుడికి కూడా రూ.100 కోట్లు ఇవ్వండి. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి ముఖ్యమంత్రిగారు కొన్ని మొక్కులు మొక్కారు. మొక్కడానికి ఆంధ్ర దేవుళ్లే దొరికారా? పద్మావతి అమ్మవారు, బెజవాడ కనక దుర్గమ్మకు, తిరుపతి వెంకన్నకు మొక్కారు. తెలంగాణ దేవుళ్లకు మొక్కుకోవచ్చు కదా.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: మీరు సీనియర్ శాసనసభ్యులు. మీకు సభా మర్యాదలు తెలుసు. మీకు ఎన్ని సార్లు చెప్పాలి ?

శ్రీ టి. జీవన్ రెడ్డి: ఆంధ్ర దేవుళ్లకు మొక్కుకొని కామన్ గుడ్ ఫండ్‌తో మొక్కులు తీర్చుకుంటారా? జీర్ణోద్ధరణ దేవాలయాలు తెలంగాణలో ఎన్నో ఉన్నాయి. వాటి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఎవరి విశ్వాసాలు వారికి ఉంటాయి. మీ విశ్వాసం యొక్క భారం రాష్ట్ర ప్రజల మీద పడకూడదు. ఆ భారం రాష్ట్ర ఖజానా మీద పడకూడదు.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి: పదే పదే దేవుళ్ల గురించి ప్రస్తావిస్తున్నారు. మీరు ఆంధ్ర దేవుళ్లకు మొక్కుకోవద్దని ఫర్మానా ఇవ్వలేదు. దేవుళ్లు ఎక్కడైనా దేవుళ్లే. పదే పదే అలా అనడం భావ్యం కాదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: ఎవరి విశ్వాసం వాళ్లది. మీకు ఆంధ్ర దేవుళ్ల మీద మోజుంటే వారికే మొక్కుకోండి. మీ విశ్వాసం యొక్క భారం రాష్ట్ర ప్రజలపై, రాష్ట్రం ఖజానాపై పడకూడదు. సెక్రటేరియట్‌ను ఎర్రగడ్డకు తరలిస్తే రాష్ట్ర ఖజానా మీద భారం పడుతుంది. చెస్ట్ హాస్పిటల్‌ను వికారాబాదుకు తరలిస్తే ఏ పౌరుడైనా అక్కడికి వెళ్లాలంటే చాలా కష్టం . అది కర్నాటక బార్డర్‌లో ఉంది. రాష్ట్రరాజధానికి వచ్చేవారు అంత దూరం వెళ్లాలంటే అదనంగా 30 కిలో మీటర్లు వెళ్లాలి.

గవర్నర్‌గారు రాజ్యాంగ పర్యవేక్షణ చేయడానికి గవర్నర్‌గారికి అధికారం ఉంది. అటువంటి గవర్నర్‌గారు రాజ్యాంగాన్ని ఉల్లంఘించే విధంగా ప్రతిపక్ష పార్టీ సభ్యుడిని మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించడం కరెక్టా? అది సమంజసమా? అటువంటి కార్యక్రమాలు చేస్తే గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు ఎలా చెబుతాము?

డా. కె. లక్ష్మణ్: గవర్నర్‌గారికి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే అంశం మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. గవర్నర్‌గారి ప్రసంగం యావత్ తెలంగాణా ప్రజలను నిరాశపరిచింది. కొత్త రాష్ట్రం, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలంగాణ ప్రజలు చాలా ఆశించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను గవర్నర్‌గారి ప్రసంగంలో పూర్తి స్థాయిలో పొందుపరచలేక పోయిందని మేము కూడా భావించాము. ఇప్పటికి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలైంది. రెండవ బడ్జెట్‌కు వస్తున్నాము. ఎన్నికల ముందు ప్రస్తావించిన వాటికి భిన్నంగా గవర్నర్ ప్రసంగం కొనసాగింది. అందులో చాలా అంశాలు విస్మరించడం జరిగింది. గవర్నర్‌గారి ప్రసంగం అంటే రాష్ట్రభవిష్యత్తుకు సంబంధించి ఒక దశ, దిశను నిర్దేశిస్తుందని భావించాము. కాని ప్రజల యొక్క ఆకాంక్షలు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారం చూపించే విధంగా గవర్నర్ ప్రసంగం ఉండాలి. ఇదొక ఆనవాయితీగా జరిగింది తప్ప రాబోవు సంవత్సర కాలంలో ప్రభుత్వం యొక్క దూరదృష్టి, ప్రజలెదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం అందులో ఏ మాత్రం కనపడడం లేదు. 60 సంవత్సరాల కల తెలంగాణ రాష్ట్రం సాకారమైందని తెలంగాణ ప్రజలకు వారి జీవితాలలో వెలుగు నిండుతుందని ఆశించాము.

3.30 మ. ప్రధానంగా నిధులు, ఉద్యోగాల నియామకాలపై ఉద్యమం జరిగింది. సమైక్య రాష్ట్రంలో సాగునీరు లేక తాగునీరు లేక రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు, మన రాష్ట్రం మనకు వస్తే, మన ప్రాజెక్టులు మనం నిర్మించుకోవచ్చు, మన నీళ్లు మనకుంటాయి, ఆ రకంగా రైతుల జీవితాలలో వెలుగు నింపుకోవచ్చు అనుకుని ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నాము. ఇప్పుడు దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతులు అప్పు చేసి పంట పండిస్తే, గిట్టుబాటుధర రాక ఇబ్బంది పడుతున్నారు. తెలంగాణలో ఎనభై నుండి తొంభై శాతం రైతులు అప్పుల ఊబిలో కొట్టుకుపోయినట్టు చాలా స్పష్టంగా తెలుస్తుంది. రాష్ట్రంలో ఒక కోటి అర్వై నాలుగు లక్షల ఎకరాల సాగు భూమి ఉంటే 50 లక్షల ఎకరాలు ఈరోజు బీడుగా మారేటువంటి పరిస్థితి ఏర్పడింది. ఖరీఫ్‌లో కూడా వర్షపాతం ముప్పై శాతానికి పైగా తగ్గింది. వేసిన పంటలు కూడా 40 శాతం వరకు ఎండిపోయాయని, వర్షాధార పంటలలో 50 శాతం దిగుబడి తగ్గిందని రైతులు, రైతు కూలీలు ఉపాధి కోసం పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు వలస వెళ్లే పరిస్థితి కనిపిస్తుంది. భూగర్భ నీటి మట్టం కూడా పూర్తిగా తగ్గిపోవడంతో వేలాది గ్రామాలలో వేసవి రాక ముందే తాగునీటికి కటకట ఏర్పడింది. హైదరాబాదులో కూడా ఈ పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. హైదరాబాదు శివారు ప్రాంతాంలో మూడు నాలుగు రోజులకు త్రాగునీరు వస్తుంది. ఎంత లోతు బోర్లు వేసినా ఎన్ని వేల రూపాయలు ఖర్చు పెడుతున్నా అప్పులు పెరుగుతున్నాయి తప్పితే నీళ్లు రాబట్టలేకపోతున్నాము. మిషన్ కాకతీయ, వాటర్‌గ్రిడ్ లాంటి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ పరిస్థితిలో మార్పు లేదు. కాబట్టి గవర్నర్ ప్రసంగంలో పెద్దగా పస లేదు. ఇటీవల ప్రభుత్వం లంచం అడిగితే ఫోన్ చేయమని ఒక టోల్‌ఫ్రీ నంబర్ ఇచ్చింది. నిజంగా గవర్నర్ ప్రసంగం తరువాత ఒక టోల్‌ఫ్రీ నంబర్ ఇచ్చి ఉంటే మొత్తం తెలంగాణ ప్రజలందరూ కూడా దాని మీద స్పందించి ఉండేవారు. ఎంత చప్పగా ఉందో ఈ గవర్నర్ ప్రసంగం అని తెలంగాణ ప్రజలు వారి భావాన్ని వ్యక్తం చేయడానికి ఆస్కారం ఉండేది. వాస్తవానికి గవర్నర్ ప్రసంగంలో, తెలంగాణలో వృద్ధి రేటు 5.3 శాతం ఉందని అన్నారు. కానీ, ఈరోజు దేశంలో వృద్ధి రేటు అందాజ్‌గా 7.2 శాతం ఉంటే, మన రాష్ట్రానికి వచ్చేసరికి అది 5.3 శాతం ఉన్నదని ఘనంగా గవర్నర్ గారి ప్రసంగంలో

చెప్పడం జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి గారు కూడా తెలంగాణ ఆర్థికంగా సంపన్న దేశం అని వనరులు పుష్కలంగా ఉన్నాయి, అదృష్టవశాత్తు మనకు మౌలికసదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయని ఆయన స్వయంగా ప్రకటించారు. అరటిపండు వలచి నోట్లోపెట్టినట్లుగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ఏ స్థాయిలో ఉండాలో ఆ స్థాయికి చేరుకోలేకపోతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉంది. తలసరి ఆదాయం విషయాన్ని వస్తే, తలసరి ఆదాయం పెరిగింది అని ఇందులో ప్రస్తావించారు, దానితోపాటు తలసరి అప్పు గురించి కూడా ప్రస్తావించి ఉంటే బాగుండేది. దాని విషయం ఆలోచన చేయాలి. ఇదే సమయంలో మహారాష్ట్ర, తమిళనాడులలో చూసినట్లయితే తలసరి ఆదాయం మన రాష్ట్రానికి మించి ఉంది. కరెంట్ సంక్షోభం విషయంలో స్పష్టత లేదు. ఛత్తీస్‌ఘడ్ నుండి వెయ్యి మెగావాట్లు ఈ రాష్ట్రానికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని, దానికి ఇంకా వైర్లు లాగుతున్నామని ఈ రకంగా ఈ సంవత్సరం కాకపోతే వచ్చే మూడు సంవత్సరాలలో 27,000 మె.వా కరెంట్ లభిస్తుందని అంటున్నారు. కాని, ఈ రోజు పారిశ్రామికవేత్తలలో విశ్వాసాన్ని కలిగించలేకపోతున్నాము. కరెంట్ లేకపోవడం వల్ల, కరెంట్ సంక్షోభం వల్ల పరిశ్రమలు చాలా మూతపడుతున్నాయి. ఉపాధి కోల్పోతున్నారు. వ్యవసాయానికి సంబంధించి రైతులకు కూడా ఈరోజు కరెంట్ లేక మూడు, నాలుగు గంటలు కూడా నిరంతరాయంగా కరెంట్ ఇవ్వలేని పరిస్థితి ఉండడం వల్ల భయానకమైన వాతావరణాన్ని రాష్ట్రప్రభుత్వం చూస్తుంది. భారీఎత్తున్న విద్యుత్ కోతలు, విధించడం వల్ల పారిశ్రామిక రంగంలో 4.1 శాతం, సర్వీస్ రంగంలో 9.7 శాతం లక్ష్యాలు పెట్టుకొని ఏ విధంగా మనం అభివృద్ధి సాధిస్తామో ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఉద్యమ సందర్భంలో ప్రధానంగా ప్రస్తావించింది ఉద్యోగాల విషయం అయినప్పుడు పరిశ్రమల గురించి, పరిశ్రమల పునరుద్ధరణ గురించి మాట్లాడడం జరిగింది. ఇంతకు ముందు పెద్దలు, జీవన్‌రెడ్డి గారు చెప్పారు. వాస్తవంగా ఆరోజు తెలంగాణలో అనేకమైనటువంటి పరిశ్రమలు ఏవైతే మనకు ఉపాధి అవకాశాలు కల్పించాయో అటువంటి పరిశ్రమలే ఈరోజు మూతపడ్డటువంటి విషయాన్ని గమనించాలి. ఆల్విన్, ప్రాగ టూల్స్, నేత స్పిన్నింగ్ మిల్స్, ఆజాంజాహీ నిజాం షుగర్ ఫ్యాక్టరీ వంటి పరిశ్రమల పునరుద్ధరణ అంశాన్ని ఎక్కడా కూడా గవర్నర్ ప్రసంగంలో లేదు. అంటే ఈరోజు వారు చెప్పినట్లుగా కార్మికమంత్రులు నాయకత్వం వహించినటువంటి కర్మాగారాలు, పరిశ్రమలే మూత పడితే ప్రజలు, కార్మికులు ఎవరికి చెప్పుకోవాలో ఒకసారి ఈరోజు సింగరేణి కార్మికులు ఒక అపురూపమైన సమ్మె 40 రోజులు చేశారు. బొగ్గు ఉత్పత్తి నిలిపివేస్తే మొత్తం దేశం అంతా కూడా ఉద్యమం వైపు దృష్టిని సారించింది. అటువంటి త్యాగాలు ఆ కార్మికులు చేశారు. ఈరోజు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి గౌరవనీయులు చంద్రశేఖర్ రావు గారు, ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రం వస్తే సింగరేణి కాలరీస్ కార్మికులు చేసిన సమ్మె కాలాన్ని లీవ్‌గా పరిగణిస్తామని చెప్పి రూ.25,000 /- అడ్వాన్స్ ఇస్తే, ఆ రూ.25,000/- అడ్వాన్స్‌ను కూడా జీతాలలో పట్టుకునే పరిస్థితి ఈరోజు ఉంది. అంటే నలభై రోజులు సమ్మె చేసి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి, తెలంగాణ ఉద్యమాన్ని సాధించడంలో సింగరేణి కార్మికులు ఎంతో అపురూపమైన పాత్ర నిర్వహిస్తే వారికి అడ్వాన్స్‌గా ఇచ్చిన రూ.25,000 /- మళ్లీ వారి జీతంలో పట్టుకునే పరిస్థితిని గురించి వారు ప్రశ్నిస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చింది, మాకు జరుగుతున్న మేలు, మాకు జరుగుతున్న లాభం ఏమిటని అడుగుతున్నారు. అంటే, బంగారు గనులుగా భావించే ఈ యొక్క కోల్ బెల్ట్‌లో పనిచేసే వారి యొక్క చెమటను మనం చూస్తూనే ఉన్నాము. ఈరోజు అక్కడ ఉన్నటువంటి స్కూళ్లు మూతపడే పరిస్థితి ఉంది కాబట్టి తప్పకుండా స్కూళ్లను కూడా ప్రభుత్వ ఆదీనంలోకి తీసుకుంటాం. ఆ టీచర్లను కూడా ప్రభుత్వ టీచర్లుగా పరిగణిస్తామని ఎన్నికల్లో చెప్పారు. అది మాటల వరకే పరిమితం అయ్యింది కాబట్టి సింగరేణి కాలరీస్ దుస్థితిని మీ దృష్టికి మేము తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము. అదే రకంగా గోల్కొండ వేదికగా ఆగస్టు 15 వ తేదీన దళితులకు, గిరిజనులకు మూడు ఎకరాల భూమిని పంపిణీ చేస్తామని చాలా స్పష్టంగా చెప్పారు. అందరూ కూడా చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఆ కార్యక్రమం అమలుకు నోచుకున్నట్లయితే దళితుల జీవితాలలో వెలుగు వస్తుందని వారి అభ్యున్నతి కోసం కాంక్షించి అందరం కూడా సమర్థించాము. కాని, ఈరోజు ఎక్కడవేసిన గొంగడి అక్కడే ఉన్నట్టుగా ఉంది. దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ పథకం కాగితాలకే పరిమితం అయ్యింది. ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. పంపిణీ జరిగిన భూమిలో కూడా దళితులు సాగుకు నోచుకోని పరిస్థితి కనబడుతుంది. దళితుల భూపంపిణీ విషయం అలాగే ఉంది. రెండు పడకల ఇళ్ల నిర్మాణం అధ్యక్షా, తెలంగాణ వస్తే, పేదవాడికి పక్కా ఇల్లు అనే కల సాకారం అవుతుందని చెప్పి, ఎన్నికల సందర్భంగా 125 గజాలలో రెండు బెడ్‌రూమ్‌లతోపాటు హాల్, కిచెన్, బాత్‌రూమ్ కట్టిస్తామని ఒక పేద కుటుంబం గౌరవంగా జీవించే పరిస్థితిని తీసుకొస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లలో జరిగినటువంటి అవినీతిని వెలికి తీయడానికి సిఐడి విచారణ జరుగుతుందని ఒక శాసనసభ్యుడు

చెప్పడం జరిగింది. ఆ సీఐడి నివేదిక వచ్చిన తరువాత, భవిష్యత్‌లో గ్రామాలలో, పట్టణాలలో ఉండే పేదలకు రెండు పడక గదుల యొక్క ఇళ్ల నిర్మాణాన్ని ఏ రకంగా సాకారం చేస్తారన్న దానికి స్పష్టమైన ఒక ప్రణాళిక లేదు. ఏ రకంగా ఆ కార్యక్రమం చేపడతారన్న విషయాన్ని కూడా గవర్నర్ ప్రసంగంలో పొందుపరచకపోవడం పేదలందిరినీ నిరాశ పరుస్తున్నది. ఈ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఏవైతే అర్ధాంతరంగా ఆగిపోయాయో వాటిని పూర్తి చేసిన తరువాతనే మళ్లీ కొత్తవి చేపడతాము అంటున్నారు. అప్పటికి పుణ్యకాలం గడచిపోతుంది. ఒక సంవత్సరం పూర్తి అవుతున్నది. మళ్లీ కొత్త కార్యక్రమాలు, కొత్త ఇళ్లు ఎప్పుడు చేపడతారు? ఈరోజు ఇళ్లు లేని వారు చాలా మంది ఎదురు చూస్తున్నారు. కాబట్టి రెండు పడక గదుల నిర్మాణం విషయంలో స్పష్టతను ఇవ్వాల్సిన అవసరం వుంది. అంతేకాదు ఈ రెండు పడక గదుల ఇళ్లు హైదరాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్‌కే పరిమితం చేశారు అనేటువంటి వాదనలు వినిపిస్తున్నాయి. ఇది కూడా ఏమాత్రం సమంజసం కాదని, స్పష్టంగా ప్రభుత్వం ఒక ఆలోచనతో ముందుకు రావాలి. అదే రకంగా కేజీ టు పీజి ప్రోగ్రామ్ అధ్యక్షా. ఈ విషయంలో స్పష్టత రాకపోవడం, దానికంటూ ఒక ప్రణాళిక లేకపోవడం శోచనీయం. ఎందుకంటే ఒక సంవత్సరం పూర్తి కావొస్తుంది. జౌన్ నెల నుండి రెండవ అకాడమిక్ ఇయర్ కూడా ప్రారంభం కాబోతుంది. ఈ జూన్‌లో కూడా కేజీ టు పీజి ఉచిత నిర్భంద విద్య అమలుకు నోచుకోకపోయినట్లయితే, గంపెడు ఆశతో ఎదురుచూస్తున్న పేద పిల్లల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఆలోచించాలి. వెయ్యి కోట్లు ఖర్చు పెడితే జిల్లాకు ఒక పాఠశాల వస్తుందని చెబుతున్నారు. వెయ్యికోట్లు ఖర్చుపెడితే జిల్లాకు ఒక పాఠశాల వస్తే, ఈ పది జిల్లాలకు ఈ పాఠశాలలు సరిపోతాయా? గ్రామాలలో లేదా మండలాలలో పేద పిల్లలు కేజి టు పీజికి ఒక స్పష్టత తీసుకురావలసి ఉంటుంది. ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మీరు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తారా లేదా? ప్రభుత్వ పాఠశాలలను ఏ రకంగా పటిష్టం చేస్తారు అనే విషయంలో కూడా స్పష్టత లేదు. గత అసెంబ్లీలో ఈ అంశం గురించి మాట్లాడినప్పుడు ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడానికి ఉన్నటువంటి టీచర్లను రేషనలైజ్ చేస్తామని అన్నారు. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు సంబంధిత విద్యా శాఖ మంత్రిగా ఉండి ఉంటే బాగుండేది. ఈరోజు ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు మా యొక్క చదువులు ఏ రకంగా మారతాయో అని సందేహంలో ఉన్నారు. ప్రైవేట్ విద్యార్థుల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఈరోజు హేతుబద్ధీకరణ అనే పేరు మీద తెలంగాణలో దాదాపు 4500 బడులు మూత పడే ప్రమాదం ఉంది. ఒకవైపు కొత్త టీచర్ల నియామకాలు జరగాలని చెప్పి తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ సమాజం కోరుకుంటుంటే ఇప్పటివరకూ టీచర్ల నియామకాలు లేవు, ఉన్న టీచర్లను కూడా బదిలీ చేసినటువంటి పరిస్థితి వచ్చింది. ఆ రకంగా రేషనలైజ్ చేసి, పిల్లలు తక్కువగా ఉన్నారనే నెపంతో బడులు మూసివేస్తామనే పద్ధతి ఉంటే ఈరోజు కేజీ టు పీజి ఉచిత నిర్భంద విద్య లక్ష్యం ఏ విధంగా నెరవేరుతుంది? మన విద్యావేత్త తెలంగాణ వాది, తెలంగాణను బలపరిచిన చుక్కా రామయ్య గారు కూడా కేజి టు పీజి కార్యక్రమానికి సంబంధించి అనుమానాలను వ్యక్తం చేశారు. సెంట్రల్ సిలబస్ అంటున్నారు, ఉచితం అంటున్నారు, గురుకులం అంటున్నారు అని చుక్కా రామయ్య గారి లాంటి వ్యక్తులకే అనుమానం ఉంటే సామన్య ప్రజలకు ఏ రకంగా ఉంటుందో ఒకసారి ఆలోచన చేయాలి. అందుకనే గవర్నర్ ప్రసంగంలో కూడా కేజీ టు పీజి ఉచిత నిర్బంద విద్యలో ఏమాత్రం కూడా స్పష్టత ఇవ్వలేదు. వచ్చే సంవత్సరం అంటే మూడు సంవత్సరాల పుణ్యకాలం పూర్తి అవుతుంది. దయచేసి దీనిమీద ప్రత్యేకంగా ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను. ఈ ప్రాథమిక విద్యనే కాదు, ఉన్నత విద్యనే కాదు, ఉన్నత విద్య విషయంలో కూడా తెలంగాణలో ఉన్నటువంటి ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తెలంగాణ యూనివర్శిటీలలో కూడా ఒకటి రెండు మినహాయిస్తే అన్ని యూనివర్శిటీలలో వైస్ ఛాన్సలర్స్ లేరు. ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్‌తో ఇవ్వాళ ఉన్నత విద్య కొనసాగించే పరిస్థితి ఉందా అనే విషయం గురించి ఒకసారి ఆలోచించాలి. ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల ఆవేదనను నేను ఈరోజు వ్యక్తం చేస్తున్నాను. కనీసం యూనివర్శిటీలో జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రొఫెసర్లకు జీతాలు లేవు. అనేక డిపార్ట్‌మెంట్లలో ఒక్క ప్రొఫెసర్ లేడు. విశ్వవిద్యాలయాలలో యాభై శాతం టీచింగ్ పోస్టులు వేకెంట్‌గా ఉన్నాయి. నేను మొన్న వరంగల్‌కి వెళ్లినపుడు, అక్కడ ప్రొఫెసర్లు చెబుతున్నారు. గత నెల రిటైర్డ్ అయిన ప్రొఫెసర్‌లకు, పెన్షన్ ఇవ్వలేమని చెబుతున్నారు. ఈ రకమైన దుస్థితి ఈరోజు తెలంగాణలో ఉంటే ఏ విధంగా విద్యావంతులుగా తీర్చిదిద్దుతాము. బంగారు తెలంగాణ నిర్మాణంలో విద్యావరతులు లేకుండా ఏ రకంగా సాధ్యం అవుతుంది? యూనివర్శిటీలకు గ్రాంట్లు సరిగ్గా ఇవ్వడం లేదు. మన ఉస్మానియా యూనివర్శిటీని కాపాడుకోలేని పరిస్థితి వచ్చింది. ఉస్మానియా యూనివర్శిటి సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది, అది మూతపడే పరిస్థితి వచ్చింది.

**3.45 మ.** ఉస్మానియా యూనివర్సిటీ మూతపడే పరిస్థితి ఉన్నది. టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ లేకుండా, నాల్గవ తరగతి సిబ్బంది లేకుండా ఔట్‌సోర్సింగ్ విధానంలో కాంట్రాక్టు లెక్చరర్లతో,

కాంట్రాక్టు సిబ్బందితో నడిపించడం ఆరోగ్యకరమైనది కాదు. దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వం గమనించాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

ప్రభుత్వోద్యోగులకు వేతన సవరణ చేస్తూ 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారు. అందుకు ఉద్యోగులందరూ హర్షిస్తున్నారు కానీ ఇంతవరకు జీవోలు జారీకాలేదు. కానీ ఫిట్‌మెంట్ జనవరి నుంచి వస్తుందా, జూన్ 2వ తేదీ నుంచి వస్తుందా అన్నది కూడా ప్రశ్నార్థకంగానే ఉంది కాబట్టి ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. అంతే కాదు ప్రభుత్వోద్యోగులకు 1.11.2014 నుంచి నగదురహిత చికిత్సకోసం 230 ప్రైవేట్ ఆసుపత్రులు, 12 కార్పోరేట్ ఆసుపత్రులను ఆ జాబితాలో చేర్చి 11.30 లక్షల ఉద్యోగులకు, వారి కుటుంబసభ్యులకు ఆరోగ్యకార్డులు జారీ చేశామని చెబుతున్నారు. కానీ హైదరాబాదులోని కార్పోరేటు ఆసుపత్రులలో ఆ కార్డులు చెల్లుబాటు కావడంలేదు. ప్రభుత్వంతో ఒప్పందం జరగలేదు కాబట్టిమేం ససేమిరా ఒప్పుకోమని, ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ మాకు సరిపోదని, 30శాతం అదనంగా చెల్లిస్తే గానీ చికిత్స అందించేందుకు సుముఖంగా లేమని వారు బాహాటంగా, స్పష్టంగా చెబుతున్నారు. చికిత్సకు అవసరమైన డబ్బులు లేక ప్రభుత్వోద్యోగులు పడుతున్న దుస్థితిని మనం చూస్తున్నాం.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కూడా స్పష్టత లేదు. ప్రభుత్వం నుంచి ఉపకారవేతనం మంజూరు కానందున కళాశాల, పాఠశాల యాజమాన్యాలు పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు. విద్యార్థులు ఫీజు చెల్లిస్తే గానీ హాల్‌టిక్కెట్లు ఇవ్వమని చెబుతున్నందున విద్యార్థులు హాల్‌టిక్కెట్లు పొందలేకపోతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో "ఫాస్ట్" పథకం తీసుకొస్తామన్నారు, పలు ఆంక్షలు విధిస్తామన్నారు. దానివలన మన రాష్ట్రంలో 154 ఇంజనీరింగ్ కళాశాలలు మూతపడే పరిస్థితి వచ్చింది. ఆయా కళాశాలల్లో నాణ్యమైన బోధనా సిబ్బంది, మౌలికవసతులు లేవని చెప్పడంవలన ఆయా కళాశాలలు మూతపడడంవల్ల మన రాష్ట్రానికి చెందిన వేలమంది విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారు. కొంతమంది విద్యార్థులు చదువు మానివేసే పరిస్థితి వస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతంలోని గ్రామానికి చెందిన విద్యార్థి ఇంజనీరింగ్ లేదా మెడిసిన్ చదివాడంటే ఆ కుటుంబానికే కాదు ఆ గ్రామానికి, ఆ ప్రాంతానికి గౌరవం పెరుగుతుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై స్పష్టత లేకుండా ప్రభుత్వం బాధ్యతారహితంగా ఉండడంవల్ల విద్యార్థులు అనేక రకాలుగా ఇబ్బందులుపడుతున్నారు. ఈ విషయంలో స్పష్టత ఇవ్వాల్సిందిగా, సకాలంలో స్పందించాల్సిందిగా కోరుతున్నాను.

ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రంగా నిరుద్యోగ యువత తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోశారు. తెలంగాణ రాష్ట్రం వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని డిగ్రీలు, పీజీలు చేసిన నిరుద్యోగులు ఉద్యమించి తెలంగాణ రాష్ట్రం రావడానికి కృషిచేశారు. అటువంటి నిరుద్యోగ యువత మరలా ఉద్యమబాట పట్టాల్సిన పరిస్థితి ప్రస్తుతం వచ్చింది. గత శాసనసభ సమావేశంలోనే నిరుద్యోగ యువత గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి సమాధానమిస్తూ లక్షా ఏడు వేల ప్రభుత్వోద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, తప్పకుండా భర్తీ చేస్తామని, ఎటువంటి పరిస్థితుల్లోనూ వెనుకంజ వేయమని చెప్పారు. ఇటీవల పబ్లిక్ సర్వీసు కమీషన్‌కు చైర్మను, ఇతర సభ్యులను నియమించారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మాట్లాడుతూ అన్ని శాఖల్లోని ఖాళీలను పబ్లిక్ సర్వీసు కమీషన్ ద్వారా భర్తీ చేస్తామని చెప్పారు. గ్రూప్-1, గ్రూప్-2, డిగ్రీ కళాశాల లెక్చరర్లు, జూనియర్ కళాశాల లెక్చరర్లు, ఎస్సైలు, పంచాయతీ సెక్రటరీలు, చివరకు 12,000 ఉపాధ్యాయ ఖాళీలున్నా ఒక్క పోస్టు కూడా ఇంతవరకు భర్తీ చేయలేదు. రాష్ట్రం ఏర్పడి తొమ్మిది నెలలైనా గత ఏడు సంవత్సరాలుగా ఉద్యోగాల భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావడం లేదు. గత ఏడు సంవత్సరాలుగా ఉద్యమించిన వారు కూడా తమకు వయసు మీరిపోతుందని, ఉద్యోగాల భర్తీ చేయాలని మొరపెట్టుకుంటున్నారు. రాష్ట్రం ఏర్పడిన తరవాత ఉద్యోగాలు పొందడానికి పరీక్షలకు అవసరమైన శిక్షణ పొందేందుకు హైదరాబాదుకు వచ్చి రూములు తీసుకొని, మెస్‌లలో తింటూ నిరుద్యోగ యువత ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగాలు రాకపోవడంతో నిరుద్యోగ యువత కుటుంబంలో భారంగా అవుతున్నారు. రాష్ట్రప్రభుత్వం గతంలో ప్రకటించినట్లుగా లక్షా ఏడు వేల ఖాళీలను భర్తీ చేయడంతోబాటు కొత్తగా ప్రవేశపెట్టిన వాటర్‌గ్రిడ్ పథకంలో కూడా ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. ప్రభుత్వం వెంటనే భర్తీ చేయకపోతే నిరుద్యోగ యువతలో అశాంతి పెరుగుతుంది కాబట్టి ప్రభుత్వం వెంటనే ఖాళీలను భర్తీ చేసేందుకు ఆలోచించాలి.

తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణకు రావలసిన 3లక్షల ఉద్యోగాలు సీమాంధ్రకు తీసుకెళ్లారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఇంటికో ఉద్యోగం వస్తుందని చెప్పారు. కానీ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది నెలలైనా ఎటువంటి నోటిఫికేషన్ ఇప్పటివరకు విడుదల కాకపోవడంతో నిరుద్యోగ యువత నిరాశతో ఉన్నారు. ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో కూడా 300 పోస్టులు ఖాళీగా ఉంటే పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో వారెటువంటి కార్యకలాపాలు చేపడతారో ఆలోచించాలి.

గవర్నర్‌గారి ప్రసంగంలో కేజి నుంచి పీజి వరకు ఉచిత విద్య గురించి తెలుగు వెర్షన్‌లో ఆరో పేజీలో ప్రస్తావించారు. పౌరులను విద్యను, నైపుణ్యతను అందించడమే ప్రభుత్వ నైతిక బాధ్యతగా ఉంది. ఈ విషయంలో నా ప్రభుత్వం అనేక చర్యలు ప్రతిపాదించింది. అందులో కేజి నుంచి పిజి వరకు విద్యా నాణ్యతను మెరుగుపరచడం, అవసరమైన విద్యార్థులకు ఆర్థికసాయం అందించడం చేరి ఉన్నాయని చెప్పారు. నాకు మరలా అనుమానం వస్తుంది. ఎందుకంటే విద్యా నాణ్యత గురించి మాట్లాడుతున్నారు కానీ గవర్నర్ గారి ప్రసంగంలో ఉచిత విద్య గురించి ప్రస్తావన లేకపోవడం అనేకమైన అనుమానాలకు దారితీస్తున్నది. ఉచిత విద్యను అందిస్తామని చెప్పిన ప్రభుత్వం విద్యా నాణ్యతను అవసరమైనవారికి అందిస్తామని గవర్నర్‌గారి ప్రసంగంలో దొర్లింది అంటే మనం తీవ్రంగా ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారు కేజి నుంచి పీజి వరకు ఉచిత విద్య అందించడం నా కు అని స్వయంగా చెప్పారు. ఈ పథకం నా మానసపుత్రిక అన్నారు. అందుకే ఈ పథకం అమలుకోసమే పార్లమెంటు సభ్యులుగా ఉన్న కడియం శ్రీహరిగారిని ఉపముఖ్యమంత్రిని చేసి విద్యాశాఖను అప్పగించామని చెప్పారు. కానీ గవర్నర్‌గారి ప్రసంగంలో ఉచితం అనే పదాన్ని తీసివేసి కలను కలగానే మార్చివేశారా లేదా అనేది ముఖ్యమంత్రిగారు, ఉపముఖ్యమంత్రిగారు వారి సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను.

మనం ఇటీవల ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నాం. జనాభాలో సగ భాగం మహిళలే. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను గౌరవించాం, సన్మానం చేశాం. కానీ ఈ ప్రభుత్వంలో మహిళలెవరూ లేకపోవడం అందరినీ ఆందోళనకు గురిచేస్తున్నది. జనాభాలో సగ భాగమైన మహిళలకు కేబినెట్‌లో స్థానం లేకపోవడం మంచి పద్ధతి కాదు, ఏమాత్రం సబబు కాదు. ఎమ్మెల్యేలు కానివారికి, ఎంపీలకు సమర్థులని మంత్రిపదవులిచ్చారు. ఇతర పార్టీలకు చెందిన సభ్యులకు కూడా మంత్రిపదవులిచ్చారు. అందుకు అభ్యంతరం లేదు. కానీ మహిళలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం ఎంతమాత్రం సమంజసం కాదు, భావ్యం కాదు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు లేని కేబినెట్ ఏమాత్రం శోభ ఇవ్వదు. కాబట్టి మీపక్కనున్న సోదరీమణులను గుర్తించండి, గౌరవించండి, బాధ్యతలు కల్పించండి అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిషన్ కాకతీయ పథకం కింద ఏడాదికి రూ.7వేల కోట్ల చొప్పున నాలుగేళ్లలో రూ.28వేల కోట్లు ఖర్చుపెడుతున్నారు. మిషన్ కాకతీయ పథకంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరముంది. పారదర్శకతతో పథకాలు చేపట్టాలి. 44,000 చెరువులను రూ.28వేల కోట్లతో పునరుద్ధరించాలంటే ఎంతలోతుకు తవ్వుతారు, ఎంత పూడిక తీస్తారు, ఎంతనీటిని నిల్వచేస్తారనే విషయంలో స్పష్టత లేకపోవడంవల్ల మిషన్ కాకతీయ పథకం పార్టీ కార్యక్రమంలా కాకుండా గ్రామాలలోని ప్రజలకు ఉపయోగపడేలా ఈ విషయంలో పారదర్శకత తీసుకురావాలని కోరుతున్నాను.

భారత రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో తెలంగాణలో నివసించే ప్రతి వ్యక్తికీ ఎటువంటి పక్షపాతం లేకుండా సమాన ఆదరణ కల్పిస్తామని హామీ ఇస్తూ గవర్నర్‌గారి ప్రసంగంలో స్పష్టంగా చెప్పారు. అందుకు సంతోషం. మేం మొదటినుంచి కూడా అదే చెబుతూ వచ్చాం. హైదరాబాదులో నివసించేవారందరూ కూడా ముందుగా భారతీయులని, తెలుగు ప్రజలుగా కలిసి ఉండాల్సిన బాధ్యత ఉంది. ప్రాంతాలుగా విడిపోయినా ప్రజలుగా కలిసి ఉండాలి. కాబట్టి హైదరాబాదులో, తెలంగాణలో నివసించేవారందరూ ముందుగా భారతీయులుగా, తరవాత తెలంగాణవారిగా గుర్తించాల్సిన బాధ్యత ఉంది.

డిప్యూటీ స్పీకర్: లక్ష్మణ్ గారూ, ముగించండి.

డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, శాంతిభద్రల విషయానికి వస్తే హైదరాబాద్‌లో డ్రగ్స్ మాఫియా, బెట్టింగులు, దొంగతనాలు, దోపిడీలు, అత్యాచారాలు, ఇసుక మాఫియా, గ్రానైట్ మాఫియా ఉన్నాయి. మీడియా పైన, ప్రతిపక్షాల పైన ఆంక్షలు ఉన్నాయి. ఇది ఏమాత్రం మంచిది కాదు. వారు చెప్పినట్లుగా తెలంగాణ రాష్ట్రం బాగుపడాలంటే స్థానికసంస్థలను బలోపేతం చేయాలి. భారత ప్రధాన మంత్రి గారు కేంద్రానికి వచ్చే పన్నుల్లో 40శాతం వాటా రాష్ట్రాలకు కేటాయించారు. రాష్ట్రాలు బలపడితే దేశం బలపడుతుంది, రాష్ట్రాలు బాగుపడితే దేశం బాగుపడుతుంది. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసే టీం ఇండియా అని ప్రధాని చెప్పారు. అదే విధంగా మన రాష్ట్రం కూడా స్థానికసంస్థలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలి. గ్రామ సర్పంచ్‌లు దయనీయ స్థితిలో ఉన్నారు కాబట్టి వారికి గౌరవ వేతనం పెంచాలి. వారికి నిధులు పెంచి, విధులు కల్పించి స్థానికసంస్థలను బలోపేతం చేయాలి. వారి హక్కులకు భంగం కలిగించే పరిస్థితి తీసుకురాకూడదు. సంక్షేమ పథకాలు అమలుచేసేందుకు గ్రామసభలు తేల్చాలి. కానీ ఆ విధంగా ఎక్కడ జరుగుతున్నది.

డిప్యూటీ స్పీకర్: లక్ష్మణ్ గారూ, ముగించండి.

డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, గ్రామసభల్లో లబ్ధిదారుల గుర్తింపు జరగకుండా రాజకీయకోణంలో జరుగుతున్న విషయాన్ని గమనించాలి. గ్రామ సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ ఇవ్వడం వారిని

అవమానపరిచే విధంగా ఉంది. హైదరాబాదు, వరంగల్, ఖమ్మం కార్పోరేషన్లలో ప్రజాపాలన లేక కుంటుపడుతున్నది కావున వెంటనే స్థానికసంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నాను. గోల్కొండ కోట మీద జాతీయ పతాకాన్ని ఘనంగా ఎగురవేశాం. సెప్టెంబర్ 17న హైదరాబాదు సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసినందున ఆ రోజును పర్వదినంగా జరుపుకుంటామని ఇంతకు ముందు పలుమార్లు ప్రకటించిన విధంగా కచ్చితంగా అమలుచేయాల్సిన బాధ్యత మీమీద ఉంది.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను రాజ్యాంగపరంగా అమలుచేయడానికి ఒక చట్టం తీసుకొచ్చాం. సమైక్య రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ నిధులు దారిమళ్లుతున్నాయని చెప్పాం. దానిని ఒక నోడల్ వ్యవస్థ కిందకు తీసుకొచ్చి విధిగా ప్రతి శాఖ కూడా వారి జనాభాకు అనుగుణంగా ఖర్చు పెడతామని చెప్పారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరగడంలేదు. నెల కింద చూస్తే ఎస్సీలకు కేటాయించిన నిధులు 15శాతం కూడా ఖర్చు చేయలేదు. ఎస్టీ నిధులు 11శాతం కూడా ఖర్చు కాని పరిస్థితి చూస్తున్నాం. వాస్తవంగా వారికి కేటాయించిన నిధులు వారికే ఖర్చు చేయాల్సిన అవసరముంది.

ఇంతకు ముందు గౌరవసభ్యులు జీవన్‌రెడ్డిగారు కూడా చెప్పారు. సచివాలయం తరలింపు విషయంలో, ఛాతీ ఆసుపత్రి తరలింపులో, ఇందిరాపార్కును వినాయకసాగర్‌గా మార్పు విషయంలో ప్రజలలో చాలా అసంతృప్తి కనపడుతుంది కావున వాటి విషయంలో పునరాలోచన చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే హుస్సేన్‌సాగర్ ప్రక్షాళన పేరు మీద నాలాలకు ఇరువైపులా ఉన్న బస్తీలలో పద్దెనిమిది కిలోమీటర్ల పొడవున దాదాపు 4,000 కుటుంబాల ప్రజలు విషపూరితమైన జలాన్ని, వాయువును పీల్చుకుంటున్నందున అతి ప్రమాదకరమైన రోగాల బారిన పడే పరిస్థితి ఉన్నది కాబట్టి దానిని వెంటనే పరిగణనలోనికి తీసుకోవాలి.

**4.00 సా.** ఇటీవల కాలంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్‌కార్పోరేషన్ వారు ఆస్తిపన్ను పెంపుదలలో భాగంగా హైదరాబాద్‌లో అశాస్త్రీయంగా, ఇష్టానుసారంగా ఆస్తిపన్నును పెంచేశారు. ఆస్తిపన్నును కడుతున్న వారి కరెంటు బిల్లులను ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్ ద్వారాతీసుకువచ్చి, లక్షలాది భవనాలను ఇవ్వన్నీ కూడా కమర్షియల్ పరిధిలోకి వస్తాయని, ఇస్త్రీ చేసుకొని జీవించే రజకులు, సెలూన్స్‌ను నడిపించే మంగళి వాళ్లు, చిన్న, చిన్న వృత్తులు చేసుకునే వాళ్లందరిని కూడా మీరు వ్యాపారాలు చేస్తున్నారు, మీరు వాణిజ్య సముదాయాల్లో భాగంగా వస్తారని చెప్పి, రూ.4వేలుగా ఉన్నటువంటి ఆస్తిపన్ను ను లక్ష రూపాయల వరకు పెంచి, వారి దగ్గర నుంచి డబ్బులను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. బలవంతంగా పన్నులు వసూలు చేయడమే కాకుండా, పన్నులు కట్టకపోతే మీ ఇంటి ముందర ఉన్న సామాగ్రిని తొలగిస్తామని, ఇండ్ల ముందర చెత్త వేస్తామనే చెత్త నిర్ణయాలను హైకోర్టు కూడా తప్పు పట్టిన విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. దయచేసి హైదరాబాద్‌లో ఈ బలవంతపు ఆస్తిపన్ను వసూళ్లకు వెంటనే స్వస్తి పలకాలి. గ్రేటర్ హైదరాబాద్ విషయం గురించిన ప్రశ్నను గతంలో కూడా నేను అడగటం జరిగింది. ''జిహెచ్ఎమ్‌సి'' ఇతర సంస్థలకు చాలా కోట్ల రూపాయలు బకాయిలు పడి ఉన్నదని, ఇతర సంస్థలకు కట్టవలిసిన లైబ్రరీ సెస్సు, డ్రైనేజీ సెస్సులు, వాటర్ వర్క్స్‌కు చెల్లించాల్సిన 25శాతం సెస్సును కూడా చెల్లించలేదు. రంగా రెడ్డి జిల్లా పరిషత్ గ్రంథాలయ సంస్థకు రూ.25 కోట్లు బకాయి, మెదక్ జిల్లా పరిషత్ గ్రంథాలయ సంస్థకు రూ.65కోట్లు బకాయిలు ఉన్నది. నగర పాలక సంస్థ వాళ్లకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకున్నప్పటికీ ఈ చట్టాన్ని మీరు ఏవిధంగా తీసుకువచ్చారు? గ్రంథాలయాలకు రావాల్సిన డబ్బులు రాకపోవడం వల్ల, వారు ఆ కరెంట్ బిల్లులు కట్టకపోవడం వలన ఈ రోజు ఆ గ్రంథాలయాలు మూత పడే పరిస్థితి ఉన్నది. అర్బన్ హెల్త్ సెంటర్‌లు కరెంట్ బిల్లులు చెల్లించకపోవడం ఆ హాస్పటల్స్‌కు కరెంట్ ఇవ్వకపోవడం వలన ఆ హాస్పటల్స్ ఈ రోజు తెరిచే పరిస్థితి లేదు. పేద బస్తీల్లో ఉండే ఆరోగ్య కేంద్రాలు, లైబ్రరీలు మూత పడుతుంటే స్పందించని నగర పాలక సంస్థ కు ఈ బలవంతపు వసూళ్లకు హక్కు ఎవరిచ్చారు? బలవంతపు వసూళ్లు చేయడం, డబ్బులు చెల్లించకుంటే ఇండ్ల ముందర చెత్త వేయడం, డప్పు చాటించడం లాంటి పనులు చేయడం మానుకోవాలి. తెలంగాణ సమగ్రాభివృద్ధిని కోరుకోవాలి. ఈ రోజు ఆస్తిపన్నును వసూళ్లు చేస్తున్న విధానాన్ని మానుకోవాలి. గతంలో ఉన్న సెల్ఫ్ అసెస్‌మెంట్ విధానాన్ని మరల కొనసాగించాలని, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను మీరు గమనించాలని కొన్ని ఉదంతాలను తెలియజేస్తున్నాను. చిన్న, చిన్న పనులు చేసుకునే వాళ్లకి, చెప్పులు కుట్టుకునే వాళ్లు నిజానికి రూ.1400 కట్టాలి. కానీ, రూ.47,000 వేలను పెనాల్టీ గా, రూ.23,000 ఎరియర్స్ కలిపి రూ.72,000 పన్నును వేస్తున్నారనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయాన్ని తప్పకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నగరపాలక సంస్థ చర్యలను అదుపుచేయాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం 18 సంవత్సరాల క్రితం మూసేసిన, రైతుల కల్పతరువుగా భావించే రామగుండం ''ఎఫ్‌సిఐ'' ను మరల పునరుద్ధరించే కార్యక్రమం,

ఈ విధంగా తెలంగాణలో మొత్తం మూత పడిన కర్మాగారాల విషయంలో, రైతుల విషయంలో, నిరుద్యోగ యువత విషయంలో, విద్యార్థుల ఫీజు రియింబర్స్‌మెంట్ విషయాల్లో గవర్నర్ గారి ప్రసంగంలో స్పష్టత, దూరదృష్టి లేదు. విద్యా రంగంలో కూడా సరైన స్పష్టత తీసుకురావాల్సిన అవసరమున్నది. ప్రభుత్వం ఈసారి ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో అయినా సరైన కేటాయింపులు చేసి, కేటాయింపులకు తగిన విధంగా ఖర్చులు పెట్టే విధానానికి నాంది పలుకుతుందని ఆశిస్తూ, రాష్ట్రంలో చేపట్టే కార్యక్రమాల విషయంలో ప్రభుత్వం ఏక పక్షంగా నిర్ణయాలు చేయకుండా, ఏ విధంగా కార్యక్రమాలను అమలు చేసే బాగుంటుందని విషయంలో అన్ని పార్టీల విశ్వాసం తీసుకోవాలని, తొందర పాటు చర్యలుగా కాకుండా, దూరదృష్టితో ప్రభుత్వం వ్యవహరిస్తుందని కోరుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియజేస్తూన్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Hon'ble Deputy Speaker Madam, we welcome the Governor's Address to the Telangana Legislative Assembly. It is the second such Address of the Governor after the historic formation of Telangana State in June last year. The Telangana Government has completed nine eventful months in office in the state. The first anniversary of the formation of the new state will be celebrated on 2nd June, 2015.

The Hon'ble Governor has reviewed some achievements of the new state since June, 2014 duly reiterating the priorities, policies, programmes and schemes of the TRS Government under the leadership of KCR Saheb for the development of the state and for the welfare of different sections of people in the last nine months. We are fully aware that the state is going through teething troubles compounded by inadequate staff and delay in allotment of All India Service Officers, severe shortage of power, deficient rain fall, water scarcity, financial crunch and other issues. The Government has tried to tackle these problems. The Governor's Speech this time sounds very much like the first speech after Telangana state formation in June, 2014. Because at different places, the Governor continued to refer to the next five years even though, one year has almost over. He must have referred to the next four years leaving aside the year that is coming to close.

Though, we would know the real state of State finances in the state budget which is scheduled to be presented in the Legislature on 11th March, 2015, we have been provided reassuring the figures of state economy growth during the current financial year. We were told that the GSDP growth for the fiscal year 2014-15 would be around 5.3%. The momentum in industrial and service sector, during the fiscal 2014-15 would be around 5.3%. It was stated that the decline in agriculture production was due to adverse monsoon.

The per capita income has crossed Rs.1-00 lakh and it is likely to be Rs.1,03,889/- in the current financial year. This is a matter of satisfaction for our state. However, these statistics that are prepared by the Director of Economics and Statistics could be tricky because these are the advance estimates prepared by the officials though the financial year would be over in the next three months. The service and industrial sectors, I am afraid have not grown at the rate indicated and there have been negative growth in agriculture front also. The rabbi crop had been affected due to fall in ground water table and surface water availability owing to deficit rain fail.

It is strange that the Governor's Address has no reference whatsoever to the raw deal being meted to the Telangana State by the Central Government either in the 14th Finance Commission Grants or under the Union Budget while ignoring the state government's request for according special category status to the Telangana State. The central government is curtailing central assistance for various schemes. This is very important issue which was not being addressed in the Governor's Address. Before I go into the specific Hon'ble Governor's Address, I would like to highlight some of the issues that would have long lasting impact in the state finances in the budgetary spending in the 13th Finance Commission recommendations as well as proposal containing in the union budget for 2015-16 presented by the Union Finance Minister Sri Arun Jaitley in the parliament are going to adversely affect the Telangana state finances and its ability to implement the welfare programmes and developmental activities.

First, I would like to refer to the recommendations of 15th Finance Commission which have been accepted by the union government in toto in additional terms through reference of 14th Finance commission was to take into account the resources available to the successor states on reorganization of state of Andhra Pradesh and make recommendations of successor state. However, the recommendations of 14th Finance Commission with regards to Telangana State and Andhra Pradesh seem to be weighed in favor of Andhra Pradesh at the expense of Telangana State. Basing on the projections on a project of pre-devolution on revenue deficits made by Andhra Pradesh the 14th Finance Commission has included Andhra Pradesh among the11 states' grant in aid to cover the revenue deficit has been suggested. Madam, Andhra Pradesh stands to get grant in aid of Rs.22113 crores to cover revenue deficits. However, no grant in aid for Telangana State has been suggested on the ground that the state is revenue surplus. Further, 14th Finance Commission has suggested a cut to the Telangana State from the central taxes divisible pool from 2.919% to 2.48%. Whereas the Andhra Pradesh share has been raised to 4.30%. This is unfair. Because the collection of central taxes due to corporation tax, income tax, custom duty, other taxes and duties are far higher in Telangana compared to Andhra Pradesh. But still and if I have to give details, the approximate taxes collected by the Government of India from Telangana State is approximately Rs.40,000 crores, out of which, the Telangana State gets only Rs.12,823 crores. The taxes collected by Andhra Pradesh are less than Rs.30000 crores. And they are getting Rs.22,638 crores. And if I have to give the figure of special grants recommended by 14th Finance Commission in various heads that the basic grant due to rural local bodies, urban local bodies, farmers' grants, state disaster response fund, SBRFs., central share, special grant, judiciary demands and grants in aid etc., the total amount allocated for Andhra Pradesh would be Rs.1,56,204.24 crores in the next five years. And the share of Telangana in this would be only Rs.31,286.82 crores. The Governor's Address is quiet on this important issue. I would like to know when the Chief Minister is going to reply as to what are the initiatives taken by the State Government to the injustice that is being meted to state of Telangana. This is a very serious matter.

To go further on this, the Telangana State also get lesser amounts towards the basic grants and performance grants recommended for rural and urban local bodies as well as the state disaster response funds and special grants for upgradation of judicial administration and all. In this, the allocation for Andhra Pradesh works out to Rs.1,69,969 crores in the total central divisible pool of Rs.39,48,187 crores in the next five years. The share of Telangana is far less. It is not even Rs.96, 000 crores. This is a matter of serious concern for all of us. I have been listening to all my leaders but none has mentioned this serious issue, which needs to be addressed immediately. In the union budget for 2015-16 which is presented by the Union Finance Minister to parliament, Andhra Pradesh has been provided with Rs.22,638 crores towards the share of union taxes and duties. The Telangana State gets only Rs.12,000 crores. In addition to union taxes devolution and grants under 14th Finance Commission, the state has to get plan grants and loans under normal plan assistance, externally aided projects, centrally sponsored schemes apart from non plan grants. Further, the Planning Commission has been abolished.

And NITI AYOG has been constituted from 1st January, 2015. The TRS Government has welcomed the formation of NITI AYOG. We have welcomed and this is what we have got. We need to address this issue. As per the analysis made on Union budget 2015-16, the government's accountability points out that the deeper examination of amounts of increased devolution of 42% to the states from the divisible central taxes, recommended by 14th Finance Commission provide a clear picture of the status of overall resources being transferred to the state. The union budget categorically states that due to higher devolution of taxes to the states, the normal central assistance, special plan assistance, specific central assistance and additional central assistance for other purposes are included in the 14th Finance Commission award itself.

Thus, 8 schemes have been discontinued. And some centrally sponsored schemes would be implemented with the changed pattern of sharing resources with the states to contribute with higher shares. The schemes to be discontinued by the Centre would include backward region grant funds.

I would like to know as to how many districts of backward regions in Telangana and how many districts of Telangana were getting the central assistance? And by this discontinuation, what will happen to the backward regions and districts of Telangana is my question.

The Modernization of police forces will not get any funds. The Rajiv Gandhi Panchayats' Abhiyan will not get any funds. The scheme for setting up 6000 model schools, the national mission for food processing, the tourism infrastructure, national e-governance plan and scheme for developing export infrastructure will get no grants from the Government of India.

4.15 సా. All the Nine Districts in Telangana are covered under BRGF. If BRGF goes, what would happen to the schemes implemented in Nine Districts of Telangana. This needs to be answered.

What would happen to other schemes viz., Opening of Schools, e-Governance, Modernization of Police Force etc.,? My Learned Friend and the Hon'ble Minister for Panchayat Raj and Rural Development and Information Technology - Sri K.T. Rama Rao must be seriously concerned over scrapping of BRGF – e-Governance scheme. This is a very serious thing. Moreover the Union Government would bear only the Capital Expenditure of 24 Central Schemes and the remaining expenditure would be borne by these States. These include the schemes like Horticulture, Livestock, Cattle, Sustained Agriculture, Dairying, Krishi Vikas Yojana, Veterinary Services, National Drinking Water Programme, Swacha Bharat Mission in Rural and Urban Areas, Afforestation, Aids Control, National Urban Livelihood Mission, Rashtriya Madhyma Siksha Abhiyan, Rashtriya Uccha Siksha Abhiyan, National Rural Employment Guarantee Scheme, Housing, Micro Irrigation etc., Thus, the burden on the State for implementing all these Central Schemes would be much higher than the precarious financial position of Telangana State. The TRS Government would really be hard pressed to find additional resources to meet the share of expenditure on these schemes. The Government would find it difficult to implement all these schemes in the absence of Central Financial Assistance.

I would like the Hon'ble Chief Minister Sri K. Chandrasekhar Rao and the Hon'ble Finance Minister Sri Eatala Rajender to tell us how they are going to overcome these financial constraints. What would happen to various developmental programmes and the Welfare Schemes which were largely funded by the Union Government? All the major programmes/ schemes implemented by the State Government are dependent upon Union Government and can the Government assure that these schemes would not be curtailed. I would like to point out that the Union Government has been silent on genuine and justifiable demands of Telangana State for Special Category Status. With regard to Pranahita and Chevella Project which is a National Project for industrial development and meant for State's schemes such as Mission Kakatiya and Drinking Water Grid, Mega Power Project etc., justice has not been done to Telangana State either by $14^{th}$ Finance Commission or in the Union Budget. I demand that we must exert pressure on the Union Government to give us real deal under $14^{th}$ Finance Commission for allocation of funds for Central Schemes and according Special Category Status to Telangana State. This is very important. I request the Hon'ble Chief Minister to move a Resolution in this august House for increase of State Share and devolution under $14^{th}$ State Finance Commission to provide allocation for Central Schemes and for conferring Special Category Status immediately.

H.E. Governor recounted the various programmes launched by the Government for the welfare of dis-advantageous sections. These include the increased allocation to SC/ST/BCs. H.E. Governor has reiterated the TRS Commitment for the welfare of Minorities which continues to suffer on account of several constraints. Apart from allocation of Rs.1,000 crore given to us, H.E. Governor assured that Government would earmark Rs.1,000 crore every year for their welfare. Shadi Mubarak Scheme has been introduced to provide Rs.51,000/- assistance to Minority Girls in Marriages. H.E. Governor has also referred to Ganga Jamuna culture pointing out that Telangana is strategically located in providing ideal ground for different cultural and religious beliefs as well as languages. The Government has assured to preserve the diverse culture of aspiring people especially Minorities.

